సమస్త ప్రక్షాళనం
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్



ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 141, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 19-06-2026 పేజీలు : 12 వెల : 2/-



2లో

## 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదు

- రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో రూ. 30,515 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సుమారు 30 వేల ఉద్యోగాలు రానున్నాయని అంచనా
- పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు పేద, మధ్య తరగతికి చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- ఇథనాల్, సెమీ కండక్టర్ల పరిశ్రమలను ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం
- ప్రాజెక్టులు ప్రారంభించాకే ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి లోకేశ్ స్పష్టీకరణ

## ఎవరు అడ్డం పడ్డా భారత్ ఫ్యూచర్‌సిటీ
# నిర్మించి తీరుతాం



- రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వన మహోత్సవాన్ని ప్రారంభించిన సీఎం
- గుర్రంగూడ అర్బన్ ఎకో పార్క్ నమూనా సీఎంకు వివరించిన అటవీ అధికారులు
- హరిత నిధి ద్వారా నాగలింగం మొక్క నాటిన సీఎం



2

ఎల్బీనగర్ ప్రాంతంలో 424 ఎకరాల విస్తీర్ణంలో పార్కు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైడ్రాను తీసుకొస్తే దానిని భూతంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. న్యాయంగా నిర్మాణాలు చేసిన వారికి జోలికి హైడ్రా వెళ్లదని స్పష్టం చేశారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే మాత్రం హైడ్రా ఊరుకోదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. చెరువులు కబ్జాలు చేయడం వల్లే కాలనీల్లో నీళ్లు నిల్వ ఉంటున్నాయన్న సీఎం, ప్రజలు ఈ విషయం గ్రహించాలన్నారు. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలో వనమహోత్సవాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. ఢిల్లీలో గాలి, నీరు మెత్తం విషమని అక్కడ నివసించలేమని, వర్షం వస్తే ముంబయి, బెంగళూరులో బయటకు రాలేని పరిస్థితి ఉందన్నారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు పరిస్థితి హైదరాబాద్ నగరానికి రాకూడదనే తమ ప్రయత్నమని తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు!

- ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణలోనే అత్యధికంగా రోడ్డు ప్రమాదాల పెరుగుదల
- 2024లో 13.5 శాతం పెరిగిన యాక్సిడెంట్లు.. కేంద్ర నివేదిక వెల్లడి
- ప్రమాదాలకు అతివేగమే ప్రధాన కారణమని గుర్తింపు
- మరణాల వృద్ధిరేటులోనూ దక్షిణ భారతంలో తెలంగాణ టాప్
- చిన్న ప్రమాదాల నమోదుతోనే సంఖ్య పెరిగిందంటున్న అధికారులు

2లో

## 7 రకాల సన్నాలకు బోనస్ - రైతు భరోసా తేదీలో మార్పు : మంత్రివర్గం కీలక నిర్ణయం



- వానాకాలం సాగుకు రైతు భరోసా ఇవ్వాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం
- హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై చర్చ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై చర్చించిన సీఎం, మంత్రులు

2

## పవన్ కల్యాణ్‌కు బెంగళూరు కోర్టులో భారీ ఊరట.. ఆ పోస్టులు తొలగించాలని ఆదేశం



- పవన్ కల్యాణ్‌కు బెంగళూరు కోర్టులో మధ్యంతర ఊరట
- భూకబ్జా ఆరోపణలపై దాఖలు చేసిన పరువు నష్టం దావా
- అవమానకరమైన పోస్టులను తొలగించాలని సోషల్ మీడియాకు ఆదేశం
- తెలంగాణలోని కోడి చెరువు భూములకు సంబంధించిన వివాదం



2లో

## ఉస్మానియా యూనివర్సిటీకి అరుదైన గౌరవం.. దేశంలోనే తొలి వర్సిటీగా ఓయూ రికార్డు

- దేశంలోనే తొలిసారిగా ఒకేసారి 4 ఐఎస్ఓ సర్టిఫికెట్లు పొందిన ఓయూ
- విద్యా, పర్యావరణ, ఇంధన, ఆహార భద్రత నిర్వహణలో అంతర్జాతీయ గుర్తింపు
- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నుంచి ధ్రువపత్రాలు స్వీకరించిన వర్సిటీ
- ప్రమాణాలు నిలబెట్టుకోవడమే అసలైన సవాల్ అని సూచించిన బీఐఎస్
- వర్సిటీ 109 ఏళ్ల చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టమన్న వీసీ ప్రొఫెసర్ కుమార్

## నీట్-యూజీ రీ ఎగ్జామ్‌పై ఊహాగానాలు నమ్మొద్దు- ప్రశాంతంగా పరీక్ష రాయండి: ఎన్‌టీఏ




2లో

- జూన్ 21న షెడ్యూల్ ప్రకారమే నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్
- వాయిదా పడుతుందన్న ప్రచారాన్ని ఖండించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ
- పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడి

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి

- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారన్న జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులనే ప్రజలు కనుమరుగు చేస్తారని వ్యాఖ్య
- ఉన్న పథకాలను చెడగొట్టొద్దని హితవు

2లో



## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు: కవిత

- గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేసిన కవిత
- తాను జైల్లో ఉన్నప్పుడు కొందరు నేతలు తన వద్దకు వచ్చారన్న కవిత
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో వచ్చారని వెల్లడి
- ఆ ప్రతిపాదనను తాను తీవ్రంగా వ్యతిరేకించానన్న కవిత
- పార్టీ కోసం ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా సిద్ధపడ్డానని వెల్లడి



2లో



2లో

## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- హాల్ టికెట్ చూపిస్తే బస్సు ప్రయాణం ఉచితమని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- నీట్ పరీక్షలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్టీఏ

# రోడ్డు ప్రమాదాల పెరుగుదలలో తెలంగాణ టాప్..

దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రహదారి ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధి రేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం. ఈ ప్రమాదాల్లో కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధి రేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగం వల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా, సుమారు 2,760 మంది మృత్యువాత పడ్డారు. వీటితో పాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనల కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి.

అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదు కాని చిన్న చిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం మరియు ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు.

ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# 'నాన్-సీరియస్ ప్లేయర్'కు ఏపీలో చోటులేదు

పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు చేరేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన 18వ రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ. 30,515 కోట్ల విలువైన 50 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో 29,677 ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన కేవలం ధనికులకే సాధ్యమనే భావనను తొలగించి, సామాన్యులు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అనువైన వాతావరణం సృష్టించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెద్ద ఎత్తున పారిశ్రామికాభివృద్ధి జరుగుతోంది. ఈ ఫలాలు పేద, మధ్య తరగతికి ఉద్యోగాల రూపంలోనే కాకుండా, వారు కూడా కంపెనీలు స్థాపించేలా ప్రోత్సహించాలి. స్టార్టప్‌లకు పెద్దపీట వేయాలి. దీనికోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్టీఐహెచ్ (ఆర్టీఐహెచ్) సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, వెంచర్ క్యాపిటలిస్టుల నుంచి పెట్టుబడులు ఆకర్షించాలి" అని దిశానిర్దేశం చేశారు.

ప్రాజెక్టులకు అనుమతులు పొందాక వెంటనే పనులు ప్రారంభించని సంస్థల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, 'నాన్-సీరియస్ ప్లేయర్స్'కు ఏపీలో చోటులేదని హెచ్చరించారు.

**ఇథనాల్, సెమీ కండక్టర్లకు పెద్దపీట**

ఇథనాల్ ఆధారిత ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలని, దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఇంధన దిగుమతుల భారం తగ్గుతుందని సీఎం అన్నారు. 40 శాతం ఇథనాల్ బ్లెండింగ్‌కు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు.

అదేవిధంగా, సెమీ కండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, లీథియం అయాన్, ఫాస్ట్ ఛార్జింగ్ బ్యాటరీల ఉత్పత్తిని ప్రోత్సహించాలని ఆదేశించారు. రైతుల కోసం ప్రత్యేకంగా మైక్రో ఇరిగేషన్ ఎక్విప్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయాలని, దీనివల్ల రైతులకు తక్కువ ధరకే పరికరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

**పర్యాటకం, మౌలిక వసతులపై దృష్టి**

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు టెంపుల్ టూరిజం, బీచ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. సూర్యలంక బీచ్‌కు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, హార్సిలీ హిల్స్‌లో మంచి రిసార్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. పురాతన స్వర్ణగిరిగా పేరున్న జొన్నగిరి గోల్డ్ మైన్ ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతాల వద్ద కార్మికులకు అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు చేపట్టాలని, ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను ఆటోమేషన్ చేసి రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ తయారీ కేంద్రాన్ని వేగంగా పూర్తి చేయాలని, బెంగళూరు-పుట్టపర్తిని ఏరోస్పేస్, డిఫెన్స్ కారిడార్‌గా మార్చాలని ఆదేశించారు.

**ప్రాజెక్టులు ప్రారంభించాకే ప్రోత్సాహకాలు: మంత్రి లోకేశ్**

ఈ సమావేశంలో పాల్గొన్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ కీలక సూచనలు చేశారు. భూ కేటాయింపులు పొందిన కంపెనీలు ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాతే ప్రోత్సాహకాలు, రాయితీలు అమలు చేయాలని స్పష్టం చేశారు. "ప్రాజెక్టులు వేగంగా ప్రారంభమైతేనే జీఎస్టీ రూపంలో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. అప్పుడు ప్రోత్సాహకాలు ఇవ్వడం సమంజసంగా ఉంటుంది" అని అభిప్రాయపడ్డారు. స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని, ఆంధ్రా యూనివర్సిటీలో రేర్ ఎర్త్ మినరల్స్‌పై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 7 రకాల సన్నాలకు బోనస్ - రైతు భరోసా తేదీలో మార్పు : మంత్రివర్గం కీలక నిర్ణయం

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ అనధికార సమావేశంలో రైతు భరోసా సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగుకు రైతు భరోసాను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ నెల 30న మధిరలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.

**ఈ నెల 30న రైతుభరోసా నిధులు విడుదల :**

వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 30న మధిరలో జరిగే భారీ బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.

ఏడు రకాల సన్న రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లుగా వివరించారు. యాసంగి సీజన్‌లో సుమారు 80 లక్షల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆయన, కేంద్రం మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రుల సమావేశంలో డిమాండ్ చేసినట్లు వివరించారు.

వానాకాలంలో ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలవాలని నిర్ణయించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

రామగుండంలో ఉత్పత్తయ్యే ఎరువుల్లో అత్యధికంగా రాష్ట్రానికే కేటాయించాలన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ఎంపీలు కలిసి రావాలని కోరారు. ఇకపై డిజిటల్ కేబినెట్ సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తాం :**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలతో విత్తనాలు వేయాలని రైతులను కోరుతున్నామన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. లక్షమెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ యూరియాను కేంద్రం పంపించలేదన్నారు. తెలంగాణలో పండిన పంటలను కొనుగోలు చేయట్లేదని ఆక్షేపించారు. 17 లక్షల మెట్రిక్ టన్నులు తాము కొనుగోలు చేస్తే కేంద్రం ఇంకా కొనుగోలు చేయట్లేదన్నారు. తాము డిమాండ్ చేసినట్లు యూరియా రాకపోతే ఉద్యమం ద్వారానైనా సాధిస్తామన్నారు. కేంద్రం ఎంఎస్‌పీ ప్రకటించి చేతులు దులుపుకొని రాష్ట్రంపై భారం వేస్తోందన్న మంత్రి తుమ్మల, ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రులను కలవాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మంత్రులు, అన్ని పార్టీల శాసనసభా పక్ష నేతలతో ఢిల్లీకి వెళ్తామని తెలిపారు. రామగుండం ఎరువులు ఇతర రాష్ట్రాలకు పంపించి రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. ఇక్కడి ఎరువుల కోసం అవసరమైతే ప్రభుత్వం తరఫున ఉద్యమం చేపడతామన్నారు.

**వీబీజీ రామ్‌జీ పథకంపై నిరసన తెలిపాలని నిర్ణయం :**

మంత్రి సీతక్క మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ జులై 1 నుంచి అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని వివరించారు. ఆ పథకంపై నిరసన తెలపాలని నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. వీబీజీరామ్ జీపై నలుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ పథకంతో జరిగే నష్టాన్ని మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి అరుదైన గౌరవం.. దేశంలోనే తొలి వర్సిటీగా ఓయూ రికార్డు

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) దేశ ఉన్నత విద్యా రంగంలో చారిత్రాత్మక ఘనత సాధించింది. దేశంలోనే తొలిసారిగా ఒకేసారి నాలుగు అంతర్జాతీయ ఐఎస్ఓ (ఐఎస్ఓ) సర్టిఫికెట్లను అందుకున్న ఏకైక విశ్వవిద్యాలయంగా రికార్డు సృష్టించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఈ ప్రతిష్ఠాత్మక ధ్రువపత్రాలను నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో వర్సిటీకి అందజేసింది. విద్యాసంస్థల నిర్వహణ, పర్యావరణం, ఇంధనం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది.

యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (సదరన్ రీజియన్) సందీప్ కుమార్ కనోజియా ఈ సర్టిఫికెట్లను వీసీకి అందజేశారు.

**ఓయూకు లభించిన నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్లు ఇవే:**

**ISO 21001:2018:** విద్యా సంస్థల నిర్వహణ వ్యవస్థలకు (Educational Organisations Management Systems) సంబంధించినది. ఇది బోధన, అకడమిక్ పరిపాలనలో నాణ్యతా ప్రమాణాలను నిర్ధారిస్తుంది.

**ISO 14001:2015:** పర్యావరణ నిర్వహణ వ్యవస్థలకు (Environmental Management Systems) చెందినది. క్యాంపస్‌లో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలకు ఈ గుర్తింపు లభించింది.

**ISO 50001:2018:** ఇంధన నిర్వహణ వ్యవస్థలకు (జుఅవతీస్త్రఎ మీఖుఖుస్త్రవఎవత్ ూఎర్వఎం) సంబంధించినది. విద్యుత్ వాడకంలో సామర్థ్యం, ఇంధన పొదుపు చర్యలకు ఈ ధ్రువీకరణ ఇచ్చారు.

**ISO 22000:2018:** ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలకు (Food Safety Management Systems) చెందినది. క్యాంపస్‌లోని హాస్టళ్లు, క్యాంటీన్లలో విద్యార్థులకు అందించే ఆహారంలో భద్రతా ప్రమాణాలకు ఈ సర్టిఫికెట్ లభించింది.

ఈ సందర్భంగా సందీప్ కుమార్ కనోజియా మాట్లాడుతూ.. ఈ ఘనత సాధించడం అభినందనీయమని, అయితే ఈ ప్రమాణాలను నిలబెట్టుకోవడమే అసలైన సవాల్ అని అన్నారు. "ఈ సర్టిఫికెట్లు సాధించడం ఒక ముఖ్యమైన విజయం. కానీ, నాణ్యతా ప్రయాణంలో ఇది గమ్యం కాదు, కేవలం ఆరంభం మాత్రమే. ఈ ప్రమాణాలను నిరంతరం కొనసాగిస్తూ, మెరుగుపరుచుకోవడంలోనే అసలైన విజయం ఉంది" అని ఆయన స్పష్టం చేశారు.

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొళుగరమ్ మాట్లాడుతూ. వర్సిటీ 109 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన ఘట్టమని అభివర్ణించారు. "మేము గత విజయాలపైనే ఆగిపోము. అంతర్జాతీయ ప్రమాణాలను స్వీకరించడం ద్వారా భవిష్యత్ సవాళ్లను, ప్రపంచ స్థాయి అంచనాలను అందుకునేందుకు ఉస్మానియాను సిద్ధం చేస్తున్నాం. విద్యార్థులు, సమాజ అవసరాలను తీర్చడమే మా లక్ష్యం" అని ఆయన తెలిపారు.

ఈ విజయం దేశంలోని ఇతర ఉన్నత విద్యాసంస్థలకు పాలన, నాణ్యత నిర్వహణలో ఒక బెంచ్‌మార్క్‌గా నిలుస్తుందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేశ్ రెడ్డి అన్నారు. ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (IQAC)తో పాటు వివిధ అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు సమష్టిగా కృషి చేయడం వల్లే అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ గుర్తింపు సాధ్యమైందని వర్సిటీ అధికారులు వివరించారు. ఈ ధ్రువీకరణతో అకడమిక్ పరిపాలన, పర్యావరణ హితం, ఇంధన సామర్థ్యం, ఆహార భద్రత వంటి అంశాల్లో ఓయూ తన నిబద్ధతను చాటుకుంది.

# నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు: కవిత

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌లపై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు.

"నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు. ఎన్నికల సమయంలో చర్చ అంతా కేవలం ప్రభుత్వ వైఫల్యాల గురించే జరిగిందని, కానీ ఆ చేదు నిజాన్ని అంగీకరించడానికి బీఆర్ఎస్ నాయకత్వం ఇప్పటికీ సిద్ధంగా లేదని ఎద్దేవా చేశారు. పార్టీలో తాను తీవ్రమైన పక్షపాతాన్ని, అవమానాన్ని చవిచూశానని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎవరు అడ్డం పడ్డా భారత్ ఫ్యూచర్‌సిటీ నిర్మించి తీరుతాం

**అభివృద్ధి చెస్తామంటే అడ్డుకుంటున్నారు :** మూసీ అభివృద్ధి చేస్తామంటే విపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో మూసీ చుట్టుపక్కల ఉంటే దోమలు నోట్లోకెళ్లేవన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలనే తాము ప్రయత్నిస్తున్నామని, నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారని రేవంత్ రెడ్డి మండపడ్డారు. అలా చెప్పిన ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవడన్నారు.

వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే ఫాంహౌస్‌కు పరిమితమయ్యారన్నారు. కల్వకుంట వాళ్ల కడుపు నిండా కాలకూట విషమేనని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. మూసీలో కాలుష్యం కంటే కల్వకుంట వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ప్రజలు వాళ్లకు బుద్ధిచెప్పారన్నారు. ప్రజలు మురికిలోనే పొర్లాలని వాళ్లు భావిస్తున్నారన్నారు.

**ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం :** ఎవరేమనుకున్నా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సబర్మతి, యమునా కంటే గొప్పగా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. చెరువులు, నాళాలు ఆక్రమిస్తే వీపులకు సున్నం పెడతామన్నారు. ఎవరు అడ్డంపడి దొర్లినా, ఎండ్రిన్ తాగినా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామన్నారు.

# పవన్ కల్యాణ్‌కు బెంగళూరు కోర్టులో భారీ ఊరట.. ఆ పోస్టులు తొలగించాలని ఆదేశం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై భూకబ్జా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రసారమైన కథనాలు, వీడియోలు మరియు పోస్టులను తక్షణమే తొలగించాలని లేదా నిలిపివేయాలని ఎక్స్, గూగుల్, మెటా వంటి సామాజిక మాధ్యమ వేదికలను బెంగళూరు న్యాయస్థానం ఆదేశించింది.తెలంగాణలోని కోడి చెరువు భూ వివాదానికి సంబంధించి తనపై వస్తున్న అసత్య ఆరోపణలపై పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను విచారించిన కోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషన్‌లో పేర్కొన్న నిర్దిష్ట యూఆర్ఎల్‌లతో పాటు, అజ్ఞాత ఖాతాల నుంచి వచ్చే ఇటువంటి పోస్టులకు కూడా ఈ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేస్తూ కోర్టు "జాన్ డో" (John Doe) ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలోని కోడి చెరువు భూములను పవన్ కల్యాణ్ కబ్జా చేశారని, భూ రికార్డులను తారుమారు చేశారని ఆరోపిస్తూ మే నెలాఖరు నుంచి జూన్ మొదటి వారం మధ్య సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు వైరల్ అయ్యాయి. ఈ దుష్ప్రచారంపై పవన్ కల్యాణ్ న్యాయపోరాటం ప్రారంభించారు. బుధవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం, తదుపరి విచారణను జులై 24వ తేదీకి వాయిదా వేసింది.

# నీట్-యూజీ రీ ఎగ్జామ్‌పై ఊహాగానాలు నమ్మొద్దు- ప్రశాంతంగా పరీక్ష రాయండి: ఎన్‌టీఏ

నీట్-యూజీ 2026 రీఎగ్జామినేషన్‌కు ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో విద్యార్థులు ప్రశాంతంగా ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలను నమ్మవద్దని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సూచించింది. జూన్ 21న జరగనున్న రీ-ఎగ్జామ్ షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. పరీక్ష వాయిదా పడుతుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని పూర్తిగా ఖండించిన ఎన్‌టీఏ, అధికారిక సమాచారాన్నే నమ్మాలని అభ్యర్థులకు సూచించింది. "మీరు ఎంతో కష్టపడి చదివారు. ఇప్పుడు మీ శ్రమపై నమ్మకం ఉంచాల్సిన సమయం వచ్చింది. ప్రశాంతంగా ఉండండి. తగినంత విశ్రాంతి తీసుకోండి. మీ వంతు అత్యుత్తమ ప్రయత్నం చేయండి. ప్రస్తుతం మీ నుంచి ఆశిస్తున్నది అంతే" అంటూ ఎన్‌టీఏ విద్యార్థులకు ధైర్యం చెప్పింది

**పరీక్ష వాయిదా అంటూ వస్తున్న ప్రచారంపై స్పష్టత**

నీట్- యూజీ పరీక్ష వాయిదా పడుతుందంటూ కొన్ని సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎన్‌టీఏ స్పందించింది. పరీక్ష నిర్ణయించిన తేదీ ప్రకారమే జరుగుతుందని మరోసారి స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మవద్దని, అధికారిక ప్రకటనలు, వెబ్‌సైట్ లేదా ఎన్‌టీఏ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్నే పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. "పరీక్ష యథావిధిగా జరుగుతుంది. వాయిదా పడుతుందన్న ఊహాగానాలు లేదా సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చలతో ప్రభావితమవ్వకండి. ఎన్‌టీఏ అధికారిక సమాచారాన్నే నమ్మండి" అని విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు. మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

# నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పరీక్ష రోజైన జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులు తమ హాల్ టికెట్ చూపించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత ప్రయాణానికి ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. ఇటీవల నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రీ-ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నీట్ అభ్యర్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు కలుగుతుంది.

# ఎరువుల సమతుల వినియోగమే అధిక దిగుబడులకు మార్గం.















## -కాసాల రైతు వేదికలో ఖేత్ బచావ్ అభియాన్ రైతులకు అవగాహన.

సమస్త ప్రక్షాళనం/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల రైతు వేదికలో గురువారం ఐకార్ నార్మ్ ఇఫ్కో ఆధ్వర్యంలో

రైతులకు శాస్త్రీయ పోషకాహార నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐకార్ నార్మ్ డైరెక్టర్ రమణ మీనాక్షి సుందరం,డిఏఓ శివ ప్రసాద్,ఇఫ్కో స్టేట్ మేనేజర్ కృపా శంకర్ లు మాట్లాడుతూ

పొలాన్ని కాపాడితేనే రైతు భవిష్యత్తు సురక్షితం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమతుల ఎరువుల వినియోగం, శాస్త్రీయ పోషక నిర్వహణ ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం యూరియా, డీఏపీ వంటి ఎరువులను విచక్షణారహితంగా వినియోగించడం వల్ల నేల సహజ సారం దెబ్బతింటోందని, ఫలితంగా సాగు ఖర్చులు పెరిగి, దిగుబడుల నాణ్యత తగ్గుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా నేల పరీక్షల ఆధారంగా అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించడం, సేంద్రియ పదార్థాల వినియోగాన్ని పెంచడం, నానో ఎరువులను ప్రోత్సహించడం అవసరమని సూచించారు.

నానో ఎరువులు ఉ భవిష్యత్ వ్యవసాయానికి దిశానిర్దేశమని వారన్నారు. నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగం వల్ల. పర్యావరణ కాలుష్యం తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

"ఆరోగ్యకరమైన నేల ఉ సుసంపన్నమైన రైతు"

ప్రధాన అతిథిగా పాల్గొన్న డా. రమణ మీనాక్షి సుందరం, డైరెక్టర్, ఐకార్-నార్మ్ మాట్లాడుతు రైతులకు నాణ్యమైన వరి విత్తనాలు, ఔషధ మొక్కల నాట్లు పంపిణీ చేస్తూ, పంటల వైవిధ్యీకరణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ఆవశ్యకతను వివరించారు.

ఖేత్ బచావో అభియాన్ ద్వారా "ఆరోగ్యకరమైన నేల ఉ అధిక దిగుబడి ఉ అధిక ఆదాయం ఉ సుస్థిర వ్యవసాయం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు ఐకార్-నార్మ్ మరియు ఇఫ్కో సంయుక్తంగా కృషి చేస్తున్నాయని వారు తెలిపారు.అనంతరం డా. డి. తమ్మిరాజు, ప్రధాన శాస్త్రవేత్త, ఐకార్-నార్మ్ మాట్లాడుతూ, "అధిక దిగుబడుల కోసం విచక్షణారహితంగా ఎరువులు వాడడం కాకుండా, నేల పరీక్షల ఆధారంగా సమతుల ఎరువుల వినియోగించాలని సూచించారు.

కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని నిపుణులతో ప్రత్యక్షంగా చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మున్సిపల్ కార్మిక సిబ్బందికి డ్రైవర్స్ కి కనీస వేతనం 26,000 ఇవ్వాలి







సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ మున్సిపల్ కార్మికులకు డ్రైవర్లకు సిబ్బందికి పర్మిట్ చేయాలని సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద మొదటి రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది

ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు సిబ్బంది కి డ్రైవర్లు కు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26,000 పెంచాలని రిటర్మేట్ బెనిపిట్ పింఛన్ ప్రమాద భీమా 5లక్షలు అమలు చేయాలనీ కొత్తగా వచ్చిన కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేసి ఈఎస్ఐ-పిఎఫ్ అమలు చేయాలని మున్సిపల్ లో చేస్తున్న కార్మికులందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పట్టణ విస్తీర్ణంకు అనుకూలంగా వర్కర్లను డ్రైవర్లను నియమించారు ప్రస్తుతం ఇతర మున్సిపాలిటీలో డ్రైవర్లకు 19500 అమలు చేస్తున్నారని అదే మాదిరిగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో డ్రైవర్లకు ఎలక్ట్రిషన్ ఇతర సిబ్బందికి 19500 జీవితం ఇవ్వాలని ఆదివారం పండగల సమయంలో సెలవులు ఇవ్వాలని మున్సిపల్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి సభ్యులు సరుకులు ప్రతి నెల ఇవ్వాలని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి మున్సిపల్ కార్మిక సిబ్బంది యొక్క సమస్యల పరిష్కారం చేయకుంటే పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు శకుంతల చంద్రకళ సిద్ధమ్మ సాయమ్మ సుశీల బేబీ రవి సాయిలు రాజు సాయిలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం.





సమస్త ప్రక్షాళనం/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మంగాపూర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే పలకపై ఓంకారం రాయించారు. ఈ సందర్భంగా దేవులపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాల దీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రతి పాఠశాల ఇంగ్లీష్ మీడియం ప్లే గ్రౌండ్ తో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వీరామణి, కార్యదర్శి మహేందర్, ఉప సర్పంచ్ కృష్ణవేణి, సునీత లక్ష్మి, విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అతిలోడ్‌తో రోడ్లపై దూసుకెళ్తున్న వాహనం





సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలో ప్రమాదానికి ఆహ్వానం!నగరంలోని ప్రధాన రహదారిపై ఓ సరుకు వాహనం సామర్థ్యానికి మించి భారీ లోడుతో ప్రయాణిస్తూ కనిపించింది. వాహనంపై ఎత్తుగా పేర్చిన బరువైన మూటలు ఏ క్షణమైనా కిందపడే ప్రమాదం ఉండటంతో ఇతర వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.ఇలాంటి అతిలోడ్ వాహనాలు రోడ్డు భద్రతకు ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు."ఒక చిన్న నిర్లక్ష్యం... భారీ ప్రమాదానికి దారితీయొచ్చు" అని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

## శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 23వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్





సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి 23వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకుని, కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని చైర్మన్ నగేష్ శెట్కార్ గారు కోరారు.ఈ కార్యక్రమం బిస్ విర్ శెట్టి, ప్రశాంత్, సంగమేష్ తదితరులు కలరు

# కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు మరియు cmrf చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి







### సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ 8 మండలాలకు చెందిన 454 చెక్కులను పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గంపేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతోందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు.

మండలాల వారీగా పంపిణీ చేసిన చెక్కుల వివరాలు:
కల్హేర్ మండలం: కళ్యాణ లక్ష్మి - 18, సీఎంఆర్ఎఫ్ - 8.
కంగ్టి మండలం: కళ్యాణ లక్ష్మి - 56, సీఎంఆర్ఎఫ్ - 8
మానూర్ మండలం: కళ్యాణ లక్ష్మి - 45, సీఎంఆర్ఎఫ్ - 5
నారాయణఖేడ్ మండలం: కళ్యాణ లక్ష్మి - 91, సీఎంఆర్ఎఫ్ - 14
నగల్ గిద్ద మండలం: కళ్యాణ లక్ష్మి - 65, సీఎంఆర్ఎఫ్ - 3
నిజాంపేట్ మండలం: కళ్యాణ లక్ష్మి - 40, సీఎంఆర్ఎఫ్ - 7
సిర్గాపూర్ మండలం: కళ్యాణ లక్ష్మి - 57, సీఎంఆర్ఎఫ్ - 4
శంకరంపేట (ఆ) మండలం: సీఎంఆర్ఎఫ్ - 13

సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ..

నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడమే తమ ధ్యేయమన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, ప్రగతి కోసం తాను నిరంతరం శ్రమిస్తానని, లబ్ధిదారులు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప సర్పంచ్లు మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల తహశీల్దార్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు

# వనమహోత్సవంలో భాగంగా అర్బన్ ఫారెస్ట్ పార్కులో మొక్కలు నాటిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





సమస్త ప్రక్షాళనం :నారాయణఖేడ్ నియోజకవర్గం పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. 'పచ్చని తెలంగాణ' కోసం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా, నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ సమీపంలో గల అర్బన్ ఫారెస్ట్ పార్కులో ఎమ్మెల్యే గారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మానవ మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో కీలకమని పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ విడతలో 16.06 కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం రాష్ట్రంలోని 12,642 నర్సరీలలో 15.61 కోట్ల మొక్కలను నాటడానికి సిద్ధంగా ఉంచడం జరిగింది.

ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో, పాఠశాల ఆవరణలలో, గ్రామాల్లోని ఖాళీ స్థలాలలో, ప్రభుత్వ భూముల్లో, అలాగే పొలాల గట్ల వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు.

చివరగా, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకుంటూ, ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు చేస్తున్న మాస్టర్ మైండ్ పాఠశాలపై ఏఐఎస్ఎఫ్ ఆందోళన

### అధికారుల చర్యలతో పుస్తకాల గది సీజ్

సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మాస్టర్ మైండ్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నారనే సమాచారంతో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. విద్యను వ్యాపారంగా మార్చుతూ విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాఠశాల ముందు ధర్నాకు దిగారు. ఈ విషయాన్ని స్థానిక మండల విద్యాధికారి (ఎంఈఓ) దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సీఆర్పీలను పాఠశాలకు పంపించారు. అధికారులు పాఠశాలలో తనిఖీలు నిర్వహించి పుస్తకాల విక్రయాలు జరుగుతున్న గదిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం జరుగుతున్నట్లు గుర్తించి సంబంధిత గదిని సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ విద్య హక్కు చట్టం, విద్యాశాఖ మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా



వ్యాపారంగా మార్చేశాయని విమర్శించారు. పాఠశాలల ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను బలవంతపు కొనుగోళ్లకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించడం అత్యంత బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని పట్టించుకోకుండా యథేచ్ఛగా పుస్తకాల వ్యాపారం కొనసాగిస్తున్నాయని అన్నారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను ఎక్కడి నుంచైనా కొనుగోలు చేసే స్వేచ్ఛ తల్లిదండ్రులకు ఉండాలని, అయితే కొన్ని పాఠశాలలు తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం అన్యాయమని తెలిపారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల కుటుంబాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ పుస్తకాల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే గుర్తింపు రద్దు చేసే వరకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చే ప్రయత్నాలను ఏఐఎస్ఎఫ్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జిల్లాలోని ఏ ప్రైవేట్ పాఠశాలలోనైనా పుస్తకాలు, యూనిఫాంలు లేదా ఇతర విద్యా సామగ్రి అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, విద్యాశాఖ కార్యాలయాల ముట్టడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు లింగం, రాకేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా భాజపా కార్యాలయంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహన సమావేశం ఖేడ్ మాజీ ఎంమ్మెల్యే విజయపాల్ రెడ్డి



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ ఈ సందర్భంగా గౌరవనీయ మాజీ శాసనసభ్యులు శ్రీ విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, ా×= ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని భాజపా సీనియర్ నాయకుల బాధ్యతలను గుర్తు చేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, భాజపాను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి గారు, ఎమ్మెల్సీ శ్రీ అంజి రెడ్డి గారు, మాజీ ఎంపీ శ్రీ బీబీ పాటిల్ గారు, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వేముల అశోక్ గారు, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ రవీందర్ గారు, శ్రీ రాజేశ్వర్ రావు దేశ్‌పాండే గారు, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ మాణిక్ రావు గారు, శ్రీ జగన్ గారు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ నారాయణాఖేడ్ నియోజికవర్గం సిర్గాపూర్ మండల్ చీమల్పాడ్ గ్రామానికి చెందిన ఉప్పరి ఎకనాథ్ గారి జన్మదిన సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారి స్వగృహం లో ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ ఉప్పరి ఎకనాథ్ చే కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు వారితో జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పురంజాన్,నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నాగల్గిద్దా మండల్ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్, తొర్నల్ సర్పంచ్ సంగమేష్ పటేల్,మధు సర్పంచ్,జ్ఞాన్ రెడ్డి,కొండల్ రెడ్డి, ఫైయాజ్,ఖాలీద్, దత్తు రెడ్డి తదితరులు కలరు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ నారాయణాఖేడ్ నియోజకవర్గం:నారాయణాఖేడ్ మున్సిపల్ కి చెందిన 2 వ వార్డ్ లో మంగలి పండు గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో నారాయణాఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ గారు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నగేష్ శెట్కార్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గూడు లేని పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అలాగే పేద ప్రజల సంక్షేమం కోసం ఉచిత సన్నబియ్యం సహా అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,బీస్ విర్ శెట్టి, కొండల్ రెడ్డి, వార్డ్ ఆఫీసిర్ రుక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్ మరియు వార్డ్ మెంబర్లు



సమస్త ప్రక్షాళనం - మోమిన్ పెట్ మోమిన్పేట్ మండలరేవరంపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో
పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని దేవరంపల్లి గ్రామ సర్పంచ్ పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్ ఫీల్డ్ అసిస్టెంట్ యస్.బుజేందర్. గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు పచ్చని తెలంగాణ' కోసం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ... మానవ మనుగడకు, పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో కీలకమని పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పని చేస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ విడతలో 16.06 కోట్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందుకోసం రాష్ట్రంలోని 12,642 నర్సరీలలో 15.61 కోట్ల మొక్కలను నాటడానికి సిద్ధంగా ఉంచడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో, పాఠశాల ఆవరణలలో, గ్రామాల్లోని ఖాళీ స్థలాలలో, ప్రభుత్వ భూముల్లో, అలాగే పొలాల గట్ల వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. చివరగా, కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సర్పంచ్ కోరారు. పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకుంటూ, ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు మరియు ఉపాధి కూలీలు, యువకులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## దారుణం మహిళపై ఐదుగురు సామూహిక లైంగిక దాడి.. ఆపై అమానుషం..!



బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లాలో ఒక సిగ్గుచేటైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఐదుగురు వ్యక్తులు ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమె మర్మాంగాలలో తూటాలు, కర్ర ముక్కలు, రాళ్లను చొప్పించారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. పోలీసులు నిందితుల కోసం గాలింపును ముమ్మరం చేశారు. ఈ దారుణమైన ఘటన జిల్లాలో మహిళల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది.బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లాలో ఒక సిగ్గుచేటైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఐదుగురు వ్యక్తులు ఒక మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, అనంతరం ఆమె మర్మాంగాలలో తూటాలు, కర్ర ముక్కలు, రాళ్లను చొప్పించారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. పోలీసులు నిందితుల కోసం గాలింపును ముమ్మరం చేశారు. ఈ దారుణమైన ఘటన జిల్లాలో మహిళల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం, జూన్ 11వ తేదీ అర్ధరాత్రి తర్వాత ఆమె ఇంటి బయటకు వచ్చిన సమయంలో కొందరు వ్యక్తులు ఆమెను బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నప్పటికీ, ఆమెకు తీవ్ర అస్వస్థత కొనసాగడంతో మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు.

వైద్య పరీక్షల సందర్భంగా బాధితురాలిపై జరిగిన దాడి తీవ్రతకు సంబంధించిన కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. ఆసుపత్రిలో పరీక్షించగా, బాధితురాలి మర్మాంగాలలో ఒక చెక్క ముక్క ఉన్నట్లు ఒక మహిళా వైద్యురాలు వెల్లడించారు. విషయం తీవ్రత దృష్ట్యా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మనీష్ వెంటనే కేసును సుమోటోగా స్వీకరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి, నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ఈ ఘటనలో పోలీసుల ప్రారంభ స్పందన, ఆసుపత్రి నిర్వహణ తీరుపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాధితురాలికి తక్షణ వైద్య సహాయం, అవసరమైన సదుపాయాలు అందించడంలో లోపాలు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనిపై కూడా అధికారులు విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. మహిళల భద్రత, లైంగిక నేరాలపై వేగవంతమైన చర్యల అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




# నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు 'డిజిటల్ రిజిస్ట్రీ' ఏర్పాటు- కేంద్రం, బీసీఐలకు సుప్రీం నోటీసులు

దేశంలో నకిలీ న్యాయవాదుల సమస్యకు అడ్డుకట్ట వేయడంతో పాటు న్యాయవాదుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జాతీయ స్థాయిలో డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తదితర సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని గురువారం నోటీసులు జారీ చేసింది. భారత బార్ అసోసియేషన్ (బీఏఐ) దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్‌లో ప్రతిపాదించిన ఆలోచన వినూత్నంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దీనిని అమలు చేయడం సాధ్యమేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

### ప్రతి న్యాయవాదికి ప్రత్యేక గుర్తింపు

దేశవ్యాప్తంగా న్యాయవాదుల కోసం నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీ ఫర్ లీగల్ ప్రొఫెషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఆర్ఎల్‌పీ) పేరుతో ఒక సమగ్ర డిజిటల్ వేదికను ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఇందులో ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ గుర్తింపు సంఖ్య (యూనిక్ నేషనల్ అడ్వకేట్ ఐడెంటిఫయర్) ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయవాది నమోదు స్థితి, విద్యార్హతలు, క్రమశిక్షణా చర్యల వివరాలు, ప్రాక్టీస్‌కు అర్హత వంటి సమాచారం రియల్‌టైమ్‌లో అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు. ప్రజలు, కోర్టులు లేదా సంబంధిత అధికారులు క్యూఆర్ కోడ్ ద్వారా న్యాయవాది వివరాలను వెంటనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

### విభిన్న రాష్ట్రాల్లో విభజనతో సమస్యలు

పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో సుమారు 18 లక్షల మంది న్యాయవాదులు నమోదై ఉన్నారు. అయితే వీరి వివరాలను ఒకే చోట సమగ్రంగా ధ్రువీకరించుకునే జాతీయ స్థాయి డేటాబేస్ లేదు. ప్రస్తుతం 23 రాష్ట్ర బార్ కౌన్సిళ్లు విడివిడిగా నమోదు ప్రక్రియలు నిర్వహిస్తున్నాయని, వీటి మధ్య ఏకరీతి ప్రమాణాలు లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక న్యాయవాది విద్యార్హతలు, నమోదు చెల్లుబాటు వంటి అంశాలను ప్రజలు తక్షణం తెలుసుకునే అవకాశం ప్రస్తుతం లేదని వివరించారు. ఆ పరిస్థితుల వల్ల నకిలీ సర్టిఫికెట్లతో లేదా తప్పుడు సమాచారంతో న్యాయవాదులుగా కొనసాగుతున్న వ్యక్తులను గుర్తించడం కష్టమవుతోందని బీఏఐ అభిప్రాయపడింది. అందుకే సాంకేతికత ఆధారిత శాశ్వత వ్యవస్థ అవసరమని పేర్కొంది.

### సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

పిటిషన్‌లో మరో ముఖ్య అంశంగా సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి రూపొందించాలని కోరారు. అడ్వకేట్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 49 కింద బీసీఐ దీనికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు న్యాయవాదులు సోషల్ మీడియా వేదికల్లో కోర్టు



హాజరులు, కేసుల వివరాలు, వ్యక్తిగత ప్రచారం కోసం వీడియోలు, రీల్స్, ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా పోస్టు చేస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

### 'అసభ్య వ్యాఖ్యలు చూస్తున్నాం'

విచారణ సందర్భంగా సోషల్ మీడియా ప్రవర్తన అంశం ప్రస్తావనకు రావడంతో ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ వేదికల్లో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. 'మేము కొన్ని నమూనాలను చూశాం. చాలా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. వాటికి న్యాయవృత్తితో ఎలాంటి సంబంధం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిజమైన న్యాయవాదులు వృత్తి నైతిక విలువలను గౌరవిస్తారని, న్యాయవాదిగా మారిన మొదటి రోజు నుంచే వృత్తి ధర్మం గురించి నేర్చుకుంటారని పేర్కొంది. న్యాయవృత్తిని అపకీర్తి పరుస్తున్న వ్యక్తులు నిజంగా వృత్తిపరమైన ప్రమాణాలను పాటించే న్యాయవాదులేనా అన్న సందేహం కూడా వ్యక్తం చేసింది.

### యువ న్యాయవాదులే భవిష్యత్తు

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి యువ న్యాయవాదుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువ న్యాయవాదులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. దేశంలోని కొన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల్లో యువ న్యాయవాదులు తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకుని విద్యా కార్యక్రమాలు, న్యాయ అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. 'మన ఆశలన్నీ యువ న్యాయవాదులు, రాబోయే తరం న్యాయవృత్తి సభ్యులపైనే ఉన్నాయి' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

### యూజీసీ పాత్ర కూడా కీలకం

న్యాయ విద్యార్హతల ధ్రువీకరణ కోసం యూజీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. బీసీఐ గుర్తింపు పొందిన అన్ని న్యాయ కళాశాలల డిగ్రీ వివరాలను ఈ పోర్టల్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో న్యాయవాదుల విద్యార్హతలను సులభంగా ధ్రువీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయ విశ్వవిద్యాలయాలను కూడా కేసులో పక్షాలుగా చేర్చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

### పర్యవేక్షణ కమిటీ ప్రతిపాదన

ఎన్‌డీఆర్ఎల్‌పీ అమలును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్‌లో కోరారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ స్థాయి న్యాయ పరిపాలన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా ఆ డిజిటల్ రిజిస్ట్రీని అభివృద్ధి చేయడానికి న్యాయ శాఖ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆధార్‌ను కేవలం గుర్తింపు కార్డుగానే ఉపయోగించాలా? కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు

# వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య


GOVERNMENT OF TELANGANA
EDUCATION DEPARTMENT

From
R.Rohini, M.Sc.,M.Ed.
District Educational Officer,
Sangareddy

To
All the Correspondents/ Managements of Private Recognized Schools, Sangareddy District

Lr.No.1877/B1/2026, Dtd: 16.06.2026

Sir/Madam,

Sub: School Education Department – Sangareddy District – Providing Free Education to the Children of Working Journalists in Sangareddy District – Request – Reg.

Ref: Representations received from various Journalists' Unions.

>>O<<

It is informed that, representations have been received from various Journalists' Unions requesting free education facilities for the children of working journalists.

In this regard, all the Correspondents/Managements of Private Recognized Schools in Sangareddy District are hereby requested to extend support by providing free education, as far as possible, to the children of working journalists of Sangareddy District, as a measure of encouragement to the journalistic community.

Your cooperation in this matter is highly appreciated.

Yours faithfully,
District Educational Officer
Sangareddy

Copy to all the Mandal Educational Officers in the District for information and necessary action.
Copy to the Journalists' Unions concerned for information.

**ప్రైవేట్ పాఠశాలలకు డీఈఓ రోహిణి ఆదేశాలు..**

**అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల కుటుంబాలకు**

**అండగా నిలవడం మన బాధ్యత**

**ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు**



**సానుకూలంగా స్పందించి సహకరించాలి**

**సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి**

2026-27 విద్యా సంవత్సరానికి గాను సంగారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణి ఆదేశాలు జారీ చేశారు.వివిధ జర్నలిస్టు సంఘాల వినతి మేరకు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ రాతీ.చీశీ.1877/దీ1/2026, ఈనెల 16వ తేదీన ఉత్తర్వులు జారీ చేస్తూ జిల్లాలోని అన్ని ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లకు డీఈఓ లేఖ పంపారు.ఈ సందర్భంగా డీఈఓ రోహిణి మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని గుర్తు చేశారు.గత కొన్నేళ్లుగా జిల్లాలో ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది. ఈ ఏడాది కూడా యాజమాన్యాలు సానుకూలంగా స్పందించి సహకరించాలన్నారు.వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలన్నదే మా ఉద్దేశం. ఇది జర్నలిస్టు సమాజాన్ని ప్రోత్సహించే చర్య అన్నారు.ఉచిత విద్య కల్పనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా మండల విద్యాధికారులను సంప్రదించవచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. పాఠశాలల యాజమాన్యాలు వీలైనంత మేరకు సీట్లు కేటాయించి జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కల్పించాలి అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వుల ప్రతులను జిల్లాలోని అన్ని మండల విద్యాధికారులకు, సంబంధిత జర్నలిస్టు సంఘాలకు కూడా పంపినట్లు తెలిపారు. డీఈఓ ఆదేశాల పట్ల జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య ప్రతి ఏటా కొనసాగుతున్న ఈ విధానం పట్ల జర్నలిస్టు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డీఈఓ ఆదేశాలను పాఠశాలల యాజమాన్యాలు సానుకూలంగా స్వీకరించి అమలు చేయాలని కోరారు.

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (18.06.2026) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.

ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.

ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.

కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.

శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.



శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# 'ఘాజీ' పాఠం మరిచిన పాకిస్తాన్?..

దక్షిణాసియాలో సముద్ర వ్యూహాత్మక సమతుల్యతను మార్చే దిశగా చైనా, పాకిస్తాన్ వేగంగా అడుగులు వేస్తున్నాయి. 1971 ఇండో-పాక్ యుద్ధం తర్వాత దాదాపు 55 ఏళ్లకు తొలిసారిగా బంగాళాఖాతంలో తన జలాంతర్గాములను మోహరించేందుకు పాకిస్తాన్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా సహకారంతో అత్యాధునిక జలాంతర్గాములను సమకూర్చుకున్న పాకిస్తాన్ నౌకాదళం, అరేబియా సముద్రాన్ని దాటి హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన ప్రభావాన్ని పెంచాలని చూస్తోంది.

దక్షిణాసియాలో సముద్ర వ్యూహాత్మక సమతుల్యతను మార్చే దిశగా చైనా, పాకిస్తాన్ వేగంగా అడుగులు వేస్తున్నాయి. 1971 ఇండో-పాక్ యుద్ధం తర్వాత దాదాపు 55 ఏళ్లకు తొలిసారిగా బంగాళాఖాతంలో తన జలాంతర్గాములను మోహరించేందుకు పాకిస్తాన్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా సహకారంతో అత్యాధునిక జలాంతర్గాములను సమకూర్చుకున్న పాకిస్తాన్ నౌకాదళం, అరేబియా సముద్రాన్ని దాటి హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన ప్రభావాన్ని పెంచాలని చూస్తోంది.

టీవల శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన కార్యక్రమంలో పాకిస్తాన్ నావికాదళానికి చెందిన కమోడోర్ ఉమర్ ఫరూఖ్ చేసిన వ్యాఖ్యలు భారత భద్రతా వ్యవస్థల్లో చర్చకు దారితీశాయి. కొత్తగా నౌకాదళంలో చేరిన పీఎన్ఎస్ హంగోర్ జలాంతర్గామి వల్ల పాకిస్తాన్ నౌకాదళం కార్యాచరణ పరిధి గణనీయంగా పెరిగిందన్నారు. బంగాళాఖాతం వంటి దూర ప్రాంతాల్లో కూడా తమ ఉనికిని చాటుకునే సామర్థ్యం లభించిందని ఆయన పేర్కొన్నారు.అయితే బంగాళాఖాతం పేరు వినగానే 1971 యుద్ధం జ్ఞాపకాలు వెంటాడుతాయి. ఆ సమయంలో పాకిస్తాన్ తన అత్యంత కీలక జలాంతర్గామి పీఎన్ఎస్ ఘాజీని భారత నౌకాదళ ప్రధాన బలగాలపై దాడి చేయడానికి పంపింది. భారత విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను ధ్వంసం చేయడం, విశాఖపట్నం నౌకాశ్రయాన్ని మైన్లతో దిగ్బంధించడం ఘాజీ లక్ష్యం. కానీ 1971 డిసెంబర్ 3-4 మధ్య రాత్రి విశాఖపట్నం తీరంలో ఘాజీ మునిగిపోయింది. ఈ ఘటనలో 93 మంది పాకిస్తానీ నావికులు మరణించారు. అప్పటి నుంచి బంగాళాఖాతంలో పాకిస్తాన్ నౌకాదళ ఉనికి దాదాపు కనిపించలేదు.

ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. చైనా సహకారంతో పాకిస్తాన్ ఎనిమిది హంగోర్-తరగతి జలాంతర్గాములను సమకూర్చుకుంటోంది. ఇవి చైనా టైప్-039బీ యువాన్ క్లాస్ జలాంతర్గాముల ఆధారంగా అభివృద్ధి చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా తొలి జలాంతర్గామి పీఎన్ఎస్ హంగోర్ ఇప్పటికే



పాకిస్తాన్ నౌకాదళంలో చేరింది. మిగిలిన జలాంతర్గాములు 2028 నాటికి సేవల్లోకి వచ్చే అవకాశం ఉంది.

ఈ జలాంతర్గాముల ప్రత్యేకత ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ (ఏఐపీ) సాంకేతికత. దీని ద్వారా అవి వారాల తరబడి సముద్రం అడుగునే ప్రయాణించగలవు. ఉపరితలంపైకి రాకుండానే ఆపరేషన్లు నిర్వహించగల కారణంగా వాటిని గుర్తించడం కష్టతరమవుతుంది. ఇదే పాకిస్తాన్‌కు కొత్త ధైర్యాన్ని ఇస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అయితే బంగాళాఖాతంలో భారత ఆధిపత్యాన్ని సవాలు చేయడం అంత సులభం కాదని రక్షణ నిపుణులు చెబుతున్నారు. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న భారత తూర్పు నావికాదళ కమాండ్, ఆధునిక యుద్ధనౌకలు, జలాంతర్గామి నిరోధక వ్యవస్థలు, అమెరికా తయారీ పీ-8ఐ పోసిడాన్ సముద్ర నిఘా విమానాలతో బలంగా ఉంది. సముద్రంలో దాగి ఉన్న జలాంతర్గాములను గుర్తించడంలో ఈ విమానాలు ప్రపంచంలోనే అత్యుత్తమంగా గుర్తింపు పొందాయి.

అంతేకాకుండా భారత నౌకాదళ యుద్ధనౌకలపై మోహరించిన ఎంహెచ్-60ఆర్ రోమియో హెలికాప్టర్లు కూడా జలాంతర్గాములను గుర్తించి వెంటనే ప్రతిస్పందించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. దీంతో బంగాళాఖాతంలోకి ప్రవేశించే ఏ విదేశీ జలాంతర్గామైనా భారత నిఘా వలలో చిక్కే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు.

పాకిస్తాన్‌కు మరో పెద్ద సవాలు రవాణా, సరఫరా వ్యవస్థ. కరాచీ నుంచి బంగాళాఖాతం వరకు ఉన్న భారీ దూరం కారణంగా నిరంతర మోహరింపులు కొనసాగించడం అంత తేలిక కాదు. మధ్యలో మిత్రదేశాల నుంచి ఇంధనం, సాంకేతిక సహకారం లేకపోతే ఆపరేషన్లు నిర్వహించడం క్లిష్టమవుతుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, పాకిస్తాన్ తాజా వ్యూహం వెనుక చైనా "స్ట్రింగ్ ఆఫ్ పెర్ల్స్" వ్యూహం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భారతదేశాన్ని సముద్ర మార్గాల్లో చుట్టుముట్టే ప్రయత్నాల్లో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని భావిస్తున్నారు. అయితే ఐఎన్ఎస్ అరిహంత్ వంటి అణుజలాంతర్గాములు, విశాఖపట్నంలో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక నౌకా స్థావరాలు, ఆధునిక నిఘా వ్యవస్థలతో భారత్ బంగాళాఖాతంలో ఇప్పటికీ తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. పాకిస్తాన్ కొత్త ప్రయత్నాలు ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచినా, భారత నౌకాదళం కట్టుదిట్టమైన నిఘా ముందు అవి ఎంతవరకు సఫలమవుతాయనేది ఆసక్తికరంగా మారింది.

**రిజిస్ట్రేషన్ సేవలు బంద్.**

**సర్వర్ నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 26 నుంచి 28 వరకు రిజిస్ట్రేషన్ సేవలకు తాత్కాలిక విరామం**

**జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు**

హైదరాబాద్:స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన వెబ్‌సైట్‌తో పాటు అనుబంధ ఆన్‌లైన్ సేవలు షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి 28 వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.సుమారు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ సర్వర్ నిర్వహణ పనుల ద్వారా సర్వర్ వ్యవస్థలు మరింత సజావుగా పనిచేయడం, భద్రతా ప్రమాణాలు బలోపేతం కావడం, సేవల నాణ్యత మెరుగుపడడం కోసం ఈ తాత్కాలిక విరామం అవసరమని ఆయన పేర్కొన్నారు.

అయితే జూన్ 26న మొహరమ్, జూన్ 28న ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలు కావడంతో, మధ్యలో ఉన్న జూన్ 27న ఒక్కరోజు మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీంతో సాధారణ ప్రజలకు కలిగే అసౌకర్యం అత్యల్పంగా ఉండేలా ఈ షెడ్యూల్ రూపొందించామని తెలిపారు.

ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు.శాఖ నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

**సర్వే నెం.186 లో ప్రభుత్వ భూమి ఆక్రమణ పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ప్రభుత్వ భూమి కబ్జాకు స్పాట్ పెట్టిన ప్రగతినగర్ పెద్దలు ఆకుల సతీష్**




Therefore, you are requested to approach the Executive Authority, of Bachpalle Village, Nizampet Muncipal corporation Medchal-Malkajgiri District for the sanction and release the same.

This is for information.


GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From
The Tahsildar
Bachupally Mandal

To
The Revenue Divisional Officer,
Malkajgiri Division
Medchal - Malkajgiri District

I invite kind attention to the subject and reference cited, wherein the complaint received by Sri Akula Sathish regarding Regarding Encroachments in Govt. Land of Sy No.186,Sai Nagar of Bachupally Village of Bachupally Mandal adjacent to Government School abd abutting Sy No.182(Pragathi Nagar, Vasavi Layout).

In this regard basing on the complaint a memo issued to Mandal Girdawar and Mandal Surveyor directed to action on illegal encroachments in Sy No .186 of Bachupally Village and Bachupally Mandal.

Further, it is submitted that as per the report submitted that the Mandal Girdawar and Mandal Surveyor has stated that the subject Land with the help of Village Map and other relevant Record it is found that the on going construction falls in Sy No.182/P & 186/p of VBachupally Village & Mandal as follows:

| Sl No. | Sy No. | Classification | Extent |
|---|---|---|---|
| 1 | 182/ P | Patta | 0-09 gts |
| 2 | 186/P | Govt Land | 0-11 gts |
| Total | | | 0-20 gts |

This is submitted for favour of kind information.and action will be initiated and land encroached will be taken in to Government Custody immediately

Enclosure : As above.

Yours faithfully,
Tahsildar
Bachupally Mandal

Copy submitted to the District Collector Medchal-Malikagiri District for favor of kind information

నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి గ్రామం తాసిల్దార్ పరిధిలోని సాయి నగర్ సర్వే నంబర్ 186 ప్రభుత్వ భూమిప్రగతి నగర్ ఫౌండర్స్/కామ్రేడ్స్ అంటూ సర్వే 11గుంటలు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, గిఫ్ట్ డీడ్, అక్రమ అనుమతులపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడి ఆ ప్రభుత్వం ని సాయి నగర్ కమ్యూనిటీ హాల్ కేటాయించాలని బాచుపల్లి తాసిల్దార్ వాణి రెడ్డికి పూర్తి వివరాలుతో ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెం.186, సాయి నగర్, బాచుపల్లి గ్రామం ప్రగతి నగర్, వాసవి లేఅవుట్ సమీపం లో ఉన్న సుమారు 11 గుంటలు (1320 చదరపు గజాలు) ప్రభుత్వ భూమి అక్రమంగా డాక్యుమెంట్ సృష్టించి ఆక్రమించుకున్నారని,రెవెన్యూ రికార్డులు అధికారిక సమాచారం ప్రకారం, సర్వే నెం.186 ప్రభుత్వ భూమిగా గుర్తించబడింది. అయితే అప్పటి రెవెన్యూ రికార్డులను పట్టించుకోకుండా కొందరు వ్యక్తులు నకిలీ,కల్పిత పత్రాలు సృష్టించి, అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి . గోపాల్ రెడ్డి-10919/2005/1504).

సంబంధిత వ్యక్తులు మరియు డాక్యుమెంట్ వివరాలు:

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 10919/2005 ఉ ఆర్. శ్రీరాములు పేరు మీద

గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 12141/2011 చెందిన భూమి అంటూ 25 గుంటలు 2058/2011 ఉ సిపిఎం నాయకులు బివి రఘువులకు గిఫ్ట్ డీడ్ చేసిన ప్రగతి నగర్ పెద్దలు,

ఈ లావాదేవీలకు ఎటువంటి చట్టబద్ధమైన టైటిల్ లేదా చైన్ డాక్యుమెంట్లు లేవని స్పష్టంగా తెలుస్తోంది.186 ప్రభుత్వ భూమిని ప్రైవేట్ సర్వే నెం.182గా చూపించి మోసపూరితంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు స్పష్టంగా కనిపిస్తుందని, డాక్యుమెంట్ల ఆధారంగా

2019లోజి+5 భవనం నిర్మాణానికి సంబంధించి హెచ్ఎండిఏ కు దరఖాస్తు చేయగా, హెచ్ఎండిఏ ప్రొసీడింగ్స్ నెం. 029095/వీజుణ/=1/ఖ6/ఎవీణూ/14102019, తేదీ 28-07-2020 ద్వారా ప్రాథమిక అనుమతి ఇవ్వడం జరిగింది దీనిపై 2022 నుంచి మేము పోరాటం చేయగా నోటీసులు వచ్చాయి కానీ చర్యలు శూన్యం,

అయితే తుది అనుమతి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఇవ్వబడలేదు. ఇటీవల మేము ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేయగా వారి ఆదేశాల మేరకు

ఎమ్మార్వో వాణి రెడ్డి బాచుపల్లి వారి రికార్డుల ప్రకారం సర్వే నెం.186 లోని 11 గుంటలు ప్రభుత్వ భూమి సర్వే చేసి ఈ ఈ 11 గుంటలు ప్రభుత్వానికే చెందుతుందని స్పష్టంగా పేర్కొనబడింది.

సర్వే నెం.186 లో

ఆక్రమించిన 11 గంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి, 11 గుంటల ప్రభుత్వ భూమి సాయి నగర్ కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించాలి అని,

ఖ . గోపాల్ రెడ్డి,=. శ్రీరాములు, సిపిఎం బి వి. రఘువులు పై ప్రభుత్వ భూమి ఆక్రమణ పై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు.

డాక్యుమెంట్ నెం. 10919/2005, 12141/2011, 2058/2011 రద్దు చేయాలి& హెచ్ఎండిఏ ప్రొసీడింగ్ నెం. 029095/ ఎం ఈ డి/ ఆర్1/యు6/ హెచ్ఎండిఏ/14102019 రద్దు చేయాలి,మోసపూరితంగా పొందిన అన్ని అనుమతులను ఉపసంహరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రగతి నగర్ ఫౌండర్స్ అంటూ పార్కులు చాలా వరకు కబ్జాలు చేయడం సహకరించడం చివరికి ప్రభుత్వ భూమిని కూడా ఈ విధంగా ఆక్రమించుకున్న వారు తక్షణమే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని & కమ్యూనిస్టులు ప్రభుత్వ భూములు కాపాడతారు కానీ కబ్జా చేసుకుని గిఫ్ట్ డీడ్ చేయడమేంటని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

# విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి

**విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి - ఏఐఎస్ఎఫ్**

**ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాలు-షూ-టై-బెల్ట్ దందాపై చర్యలు తీసుకోవాలి.**

**ఓపి, షిఫ్టింగ్, గుర్తింపు లేని విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలి.**

**హనుమకొండ గ్రామ దండోర ప్రతినిధి జూన్ 18**

**హనుమకొండ ప్రశాంత్ నగర్ లోఅనుమతి లేకుండా జిల్లా కేంద్రంలో నడిపిస్తున్న శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలనిప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి**




అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్క్లబ్లో ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి భాషాబోయిన సంతోష్ మాట్లాడుతూ, విద్య అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, విద్యను సామాజిక బాధ్యతగా అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుకూల విధానాలు అవలంబించడం వల్ల విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లాలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు, ముఖ్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించి ఓపి (రాఎఎబజుఖఅఎఎ ాావతీఎఅంంఅశీఅ), షిఫ్టింగ్ అనుమతులు, గుర్తింపు (=వఎశీస్త్రఅఙఅశీఅ) తదితర అంశాలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ బ్రాంచులకు ఎట్లాంటి అనుమతి స్పష్టంగా లేదు, విద్యా అధికారులు వెంటనే విచారణకు ఆదేశించాలని పూర్తిస్థాయి న్యాయవిచారణ చేసి వెంటనే స్నేహ నగర్, ప్రశాంత్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలను సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు షూట్, బెల్టు, ఉన్న ధరలకంటే రెండు రేట్లు మూడు రేట్లు పెంచి అమ్ముతూ తీవ్ర దూపిడికి పాల్పడుతున్నారని... వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారువేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ నిబంధనలను పాటిస్తున్నాయా లేదా అనే అంశంపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇటీవల కాలంలో తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల నియంత్రణ చట్టంపై పటిష్టమైన నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అసలు ఎందుకు లేదని విమర్శించారు..ఇటీవల కాలంలో విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలపై కేసులు పెట్టి ఉద్యమాలను ఆపలేరని, సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల ఫీజులు, రవాణా ఛార్జీలు, హాస్టల్ ఫీజులు వంటి అనేక రూపాల్లో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు, షూస్, టైలు, బెల్టులు తదితర వస్తువులను నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకువస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఊట్కూరి ప్రణీత గౌడు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపతి వినయ్ లు మాట్లాడుతూ విద్యాసంస్థలు విద్య బోధనకు పరిమితం కాకుండా వాణిజ్య కేంద్రాలుగా మారడం దురదృష్టకరమని పేర్కొంటూ, ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని బహిరంగంగా ప్రకటించే విధానం తీసుకురావాలని, ఫీజుల పెంపుపై పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు.

మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక విద్యాసంస్థల్లో తాగునీటి సౌకర్యం లేకపోవడం, మరుగుదొడ్లు దయనీయంగా ఉండటం, తరగతి గదులు సరిపోకపోవడం, ఖాళీ అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవడం, ల్యాబ్‌లు మరియు లైబ్రరీలు నిర్లక్ష్యానికి గురవడం, హాస్టళ్లలో కనీస వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ప్రభుత్వం కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాలను పక్కనపెట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని కోరారు. విద్యార్థులందరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

యూనివర్సిటీ కార్యదర్శి బుజ్జి జ్యోతి మాట్లాడుతూజూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై పెరుగుతున్న అకాడమిక్ ఒత్తిడి ఆందోళనకరమని పేర్కొన్నారు అసలు అనుమకొండ జిల్లా కేంద్ర అకాడమీలకు ప్రభుత్వ నుండి ప్రత్యేకమైన పర్మిషన్ లేదని, ర్యాంకులు, మార్కుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యత తగ్గిపోతోందని విమర్శించారు.

విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ ప్రధాన డిమాండ్లు:

ఓపి, షిఫ్టింగ్, గుర్తింపు తదితర అనుమతులపై అన్ని విద్యాసంస్థల్లో సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రశాంత్ నగర్, స్నేహ నగర్ అనుమతి లేని పాఠశాలలపై వెంటనే సీజ్ చేయాలి.

ఫీజుల దోపిడీని అరికట్టి పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.

పాఠ్యపుస్తకాలు, షూస్, టైలు, బెల్టులు, యూనిఫార్ముల పేరుతో జరుగుతున్న బలవంతపు వాణిజ్య దందాను నిలిపివేయాలి.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.

ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

జూనియర్ కళాశాలల్లో విద్యార్థులపై అకాడమిక్ ఒత్తిడిని తగ్గించే చర్యలు చేపట్టాలి.

విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను నిలిపివేసి సమాన విద్యా విధానాన్ని అమలు చేయాలి.

విద్యార్థి నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి.

ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత గౌడ్, భాష బోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, శ్రీపతి వినయ్, యూనివర్సిటీ కార్యదర్శి బొజ్జు జ్యోతి, జిల్లా సమితి సభ్యులు కందగట్ల అజయ్, మహేష్ చరణ్ పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలి.



ప్రైవేటు కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బండి అజయ్ మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాదిగ మాట్లాడుతూ... పేద విద్యార్థులు ఎన్నో అవమానాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్ల పిల్లలు ఇంకా కూలి పనులు చేసుకునే వాళ్ళ పిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్ బండారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మాదిగ, ఇతరులు పాల్గొన్నారు.

# ఈశాన్యాన్ని వణికిస్తున్న ప్రమాదకర వ్యాధి..

## ముగ్గురిలో ఒక్కరికి.. లక్షణాలే లేకుండా వేల మందికి ఇన్ఫెక్షన్!



దేశంలోనే అత్యంత అందమైన ప్రాంతంగా పేరుగాంచిన ఈశాన్య భారతదేశం నుంచి ఆందోళన కలిగించే ఆరోగ్య సమాచారం వెలుగులోకి వచ్చింది. క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన భారీ స్క్రీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది లక్షణాలు లేకుండానే టీబీ బారిన పడినట్లు గుర్తించడం ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసింది. సాధారణంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలతో టీబీని గుర్తిస్తారు. అయితే తాజాగా బయటపడిన గణాంకాలు పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో వెల్లడిస్తున్నాయి.దేశంలోనే అత్యంత అందమైన ప్రాంతంగా పేరుగాంచిన ఈశాన్య భారతదేశం నుంచి ఆందోళన కలిగించే ఆరోగ్య సమాచారం వెలుగులోకి వచ్చింది. క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన భారీ స్క్రీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది లక్షణాలు లేకుండానే టీబీ బారిన పడినట్లు గుర్తించడం ఆరోగ్య శాఖను అప్రమత్తం చేసింది. సాధారణంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలతో టీబీని గుర్తిస్తారు. అయితే తాజాగా బయటపడిన గణాంకాలు పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో వెల్లడిస్తున్నాయి.ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2025-26 వార్షిక నివేదిక ప్రకారం, జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద 2025 జనవరి నుంచి అక్టోబర్ వరకు ఈశాన్య రాష్ట్రాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ నిర్వహించారు. బలహీన వర్గాలు, ప్రమాదంలో ఉన్న సమూహాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో మొత్తం 41,727 మంది టీబీ రోగులను గుర్తించారు. వీరిలో 14,356 మందికి ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. అంటే మొత్తం కేసుల్లో సుమారు 34 శాతం మంది తమకు టీబీ సోకిన విషయం తెలియకుండానే సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారని అర్థం.

టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల్లో సుమారు 39 లక్షల మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో దాదాపు 6 లక్షల మందికి ఛాతీ ఎక్స్-రేలు కూడా తీశారు. ఈ చురుకైన తనిఖీల వల్ల సాధారణంగా ఆసుపత్రులకు వెళ్లని రోగులను గుర్తించడం సాధ్యమైందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లక్షణాలు లేని టీబీ కేసులు అత్యధికంగా అస్సాంలో 10,362 నమోదయ్యాయి. మేఘాలయలో 1,055, నాగాలాండ్‌లో 857, త్రిపురలో 510 కేసులు గుర్తించారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్‌లో 479, మణిపూర్‌లో 465, సిక్కింలో 380, మిజోరంలో 248 కేసులు నమోదయ్యాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం, లక్షణాలు లేకపోవడం టీబీ నియంత్రణలో పెద్ద సవాలుగా మారుతోంది. ఇలాంటి వ్యక్తులు చికిత్స పొందకుండా చాలా కాలం ఉండిపోవచ్చు. దీనివల్ల వ్యాధి ఇతరులకు వ్యాపించే ప్రమాదం పెరుగుతుంది. అందుకే ఆరోగ్య శాఖ ఆసుపత్రులకు వచ్చే వారిపై మాత్రమే ఆధారపడకుండా ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తోంది.టీబీని ముందుగానే గుర్తించేందుకు ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. మేఘాలయలో 'కాఫ్ ఎగైనెస్ట్ టీబీ' యాప్‌తో పాటు ఏఐ ఆధారిత పోర్టబుల్ ఎక్స్-రే యూనిట్లను ఉపయోగిస్తున్నారు. సెప్టెంబర్ 2025 నాటికి ఈశాన్య ప్రాంతంలో 10.7 లక్షలకు పైగా టీబీ అనుమానితులకు పరీక్షలు నిర్వహించడం ఈ ప్రచారం తీవ్రతను చూపిస్తోంది. ప్రజల్లో అవగాహన పెంపు, ముందస్తు నిర్ధారణ, సకాలంలో చికిత్స ద్వారానే టీబీ నిర్మూలన సాధ్యమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఉద్ధవ్‌కు షాక్ ఇచ్చిన ఆరుగురు తిరుగుబాటు ఎంపీలు.. బయటపడిన అసలు నిజం!

మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (ఖదీ)కి చెందిన ఆరుగురు రెబెల్ ఎంపీలు పార్టీని వీడటానికి గల అసలు కారణాలు వెలుగులోకి వచ్చాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించిన తీర్మానంలో వారు తమ నిర్ణయానికి దారితీసిన పరిణామాలను వివరించినట్లు సమాచారం. ఈ వ్యవహారం మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (ఖదీ)కి చెందిన ఆరుగురు రెబెల్ ఎంపీలు పార్టీని వీడటానికి గల అసలు కారణాలు వెలుగులోకి వచ్చాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించిన తీర్మానంలో వారు తమ నిర్ణయానికి దారితీసిన పరిణామాలను వివరించినట్లు సమాచారం. ఈ వ్యవహారం మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.విశ్వసనీయ సమాచారం ప్రకారం, తిరుగుబాటు ఎంపీలు పార్టీని వీడే ముందు ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించారు. ఆ తీర్మానంలో శివసేన (యూబీటీ) భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యే అవకాశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. శివసేనను హిందుత్వ సిద్ధాంతాలతో బాలాసాహెబ్ థాకరే స్థాపించారని, ఆ పార్టీ కాంగ్రెస్‌లో కలిసిపోవడానికి ఉద్దేశించినది కాదని ఎంపీలు స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ చేసిన కొన్ని వ్యాఖ్యలు కూడా వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ (ఎవీజ) కాంగ్రెస్ పార్టీలో విలీనం కావాలని సంజయ్ రౌత్ సూచించినట్లు తీర్మానంలో ప్రస్తావించారని సమాచారం. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో శివసేన (యూబీటీ) కూడా భవిష్యత్తులో కాంగ్రెస్‌లో విలీనం అయ్యే అవకాశముందనే అనుమానాలు ఎంపీలలో పెరిగాయని తెలుస్తోంది.

పార్టీ ప్రాథమిక సిద్ధాంతాలు, బాలాసాహెబ్ థాకరే



ఆశయాలకు విరుద్ధంగా నాయకత్వం వ్యవహరిస్తోందనే భావన తమలో ఏర్పడిందని తిరుగుబాటు ఎంపీలు పేర్కొన్నారు. ఈ పరిణామాల వల్ల పార్టీ నాయకత్వంపై విశ్వాసం కోల్పోయామని, అందుకే పార్టీని వీడే నిర్ణయం తీసుకున్నామని వారు తమ తీర్మానంలో వెల్లడించారు.

మరోవైపు, ఈ ఎంపీలు ప్రత్యేక వర్గంగా కొనసాగాలనే ఆలోచన చేయలేదని కూడా స్పష్టమైంది. మీడియా కథనాల్లో వీరిని విడిపోయిన వర్గంగా పేర్కొన్నప్పటికీ, తాము స్వతంత్ర గ్రూప్‌ను ఏర్పాటు చేయలేదని వారు తెలిపారు. తీర్మానం ప్రకారం, నేరుగా ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో విలీనం కావాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం, తిరుగుబాటు శివసేన (యూబీటీ) ఎంపీలు బుధవారం (జూన్ 17) ఉదయం లోక్‌సభ స్పీకర్‌ను కలిశారు. ఈ తిరుగుబాటు ఎంపీలు జూన్ 20న ఏక్‌నాథ్ షిండేను కలిసి, తాము స్పీకర్ ఓం బిర్లాను ఎప్పుడు కలిశారనే వివరాలను, అలాగే పార్టీని వీడాలని ఎందుకు నిర్ణయించుకున్నారో వివరిస్తూ రాసిన లేఖను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

ఈ పరిణామం ఉద్ధవ్ థాకరేకు పెద్ద రాజకీయ దెబ్బగా భావిస్తున్నారు. ఇప్పటికే శివసేన చీలికతో ఎదురుదెబ్బలు తిన్న శివసేన (యూబీటీ)కి ఇప్పుడు పార్లమెంటు స్థాయిలో కూడా నష్టం వాటిల్లింది. ఆరుగురు ఎంపీల నిర్ణయం భవిష్యత్తులో పార్టీ రాజకీయ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో ఈ పరిణామం మరిన్ని మార్పులకు దారితీసే అవకాశముందని భావిస్తున్నారు.

## జిల్లాలో నిట్ పరీక్షకు పగడ్బందీ ఏర్పాట్లు - జిల్లా అదనపు కలెక్టర్





:దేశవ్యాప్తంగా ఈ నెల 21 వ తేదీన NEET Re.e.am జరుగతున్నది. ఈ పరీక్ష జగిత్యాల జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలలో నిర్వహించబడుతుంది. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలలో 807 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరుకాబోతున్నారు. పరీక్ష కేంద్రాలు SKNR Arts and science Govt degree college ధర్మపురి రోడ్డు, JNTUH college of engineering నాచుపల్లి కొండ గట్టులలో రెండు కేంద్రాలు ఉన్నాయి. ఈ పరీక్ష నిర్వహణకు తీసుకోవలసిన ఏర్పాట్లను గూర్చి ఈ రోజు జిల్లా అదనపు కలెక్టర్ గారి సమక్షములో జిల్లా యంత్రాంగానికి విధి విధానాలు గూర్చి తెలియజేయడం జరిగింది. చీజుజు =వ-వ౫ఖుఎ పకడ్బందిగా నిర్వహించాలని ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. లత తెలియజేశారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు కొన్ని సూచనలు:
- ఈ సారి పరీక్ష సమయము మధ్యాహ్నం 2 గం॥ల నుండి 5-15 నిమిషాల వరకు నిర్వహించును.
- దివ్యాంగులకు 2 గం॥ల నుండి 6-20 నిమిషాల వరకు నిర్వహించబడును.
- పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కొత్త అడ్మిట్ కార్డును తీసుకుని రావాలి. పాత అడ్మిట్ కార్డు చెల్లదు. అడ్మిట్ కార్డుపై ఉన్న అడ్రస్ ప్రకారం పరీక్ష కేంద్రానికి హాజరుకావాలి.
-పరీక్ష కేంద్రంలోకి ఉదయం 11 గం॥ల నుండి మధ్యాహ్నం 1.30 వరకు మాత్రమే అనుమతిస్తారు, ఒక్క నిమిషము ఆలస్యమైనా అనుమతి ఉండదు.
- అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటుగా ఏదైన ఒక ID కార్డు తీసుకుని రావాలి.
-అడ్మిట్ కార్డుతో పాటు ఉన్న పోస్టు కార్డు సైజు ఫోటో అంటించి తీసుకుని రావాలి.
- 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు అదనంగా ఉంచుకోవాలి.
- Transparent Water బాటిల్ మాత్రమే అనుమతిస్తారు.
- పరీక్ష కేంద్రంలో ఇచ్చిన పెన్ తోనే పరీక్ష వ్రాయాలి.
- ప్రతి అభ్యర్థి పరీక్ష కేంద్రానికి రెండు అడ్మిట్ కార్డు తీసుకునిరావాలి ఒకటి పరీక్ష అయిన తరువాత -పరీక్ష కేంద్రంలో సమర్పించాలి, రెండవది మీరు తీసుకుని వెళ్ళ వచ్చు.
- ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు.
- 1.30 గం॥ల తరువాత పరీక్ష కేంద్రం మెయిన్ గేటు మూసివేయబడును.

పై విషయాలను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా గమనించి పరీక్షా కేంద్రానికి తగిన సమయానికి చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గారు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## రాజనగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




:రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ భారతపు రాజేష్ విద్యార్థులకు పుస్తకాలను అందజేసి, విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిరణ్ కుమార్, గ్రామ కార్యదర్శి రాజకుమార్, ఉప సర్పంచ్ గుగ్లోతు శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, అంగన్వాడీ టీచర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారాన్ని పలువురు అభినందించారు.

## కోరుట్ల మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా గుమ్లాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు ఎన్నిక



కోరుట్ల మండల ఉపసర్పంచ్ లందరూ సమావేశమై మండల కార్యవర్గాన్ని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుమలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ సూరినేని అరుణ్ రావు ని కోరుట్ల మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షురాలిగా ఐలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, యూసుఫ్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ బాసవేణి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సంగేమ్ గ్రామ ఉప సర్పంచ్ సుధవేణి మహేష్ గౌడ్, కోశాధికారిగా జోగినిపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎల్పుల అంబేద్కర్ గారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్లతో కలిసి గ్రామల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. అదేవిధంగా ఉపసర్పంచ్ల న్యాయపరమైన హక్కుల సాధనకై కలిసికట్టుగా కృషి చేస్తామని సందర్భంగా ఉప సర్పంచ్ల ఫోరం కమిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల గ్రామ ఉపసర్పంచ్ లందరూ పాల్గొన్నారు.

# జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్







### ఎరువుల గోదాంలు మరియు విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామం లోని పీఏసీఎస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా అప్ ద్వారా విక్రయాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

రైతులకు కావలిసిన యూరియా నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గోదాముల నిర్మాణానికి సంబంధించి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను ఆదేశించారు.

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు గ్రామంలో గోదాముల నిర్మాణానికి సంబంధించి ప్రదిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జిల్లాలో పెరుగుతున్న పంటల దిగుబడికి అనుగుణంగా గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాబార్డ్ సహకారంతో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదిత గోదాముల నిర్మాణం తో జాబితాపూరు ప్రాంతం జిల్లాలో ధాన్యం నిల్వ కేంద్రం గా మారుతుందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణాన్ని పరిశీలించారు. అదేవిధంగా అంతర్గాం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా సహకార అధికారి చెరుకు మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, ఏ డి ఏ నాయక్, రూరల్ తాశీల్దార్ హకీం మరియు తదితరులు ఉన్నారు.

# జగిత్యాల బాలిక శ్వేష్ట రెడ్డి అరుదైన ఘనత

### ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు

జగిత్యాలకు చెందిన లంకన్నగారి శ్వేష్ట రెడ్డి అనే 2 సంవత్సరాల 11 నెలల 22 రోజుల బాలిక అరుదైన ఘనత సాధించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో శ్వేష్ట రెడ్డి చోటు దక్కించుకుంది. భారతదేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులను కేవలం 1 నిమిషంలో గుర్తుచేసి, అత్యంత వేగంగా చెప్పిన టాడ్లర్‌గా రికార్డు సృష్టించింది. 2023 జూన్ 17న హైదరాబాద్‌లో జన్మించిన శ్వేష్ట రెడ్డి, జగిత్యాలకు చెందిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ- పద్మలత ల మనుమరాలు ఈ ఘనతను 2026 జూన్ 8న సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆమె ప్రతిభను గుర్తించిన ఇండియా బుక్




ఆఫ్ రికార్డ్స్ 2026, జూన్ 8న అధికారికంగా ధృవీకరించగా రెండు రోజుల క్రితం శ్వేష్ట రెడ్డికి సర్టిఫికెట్ అందించారు. "ఫాస్టెస్ట్ టాడ్లర్ టు రీకాల్ క్యాపిటల్స్ ఆఫ్ ఆల్ ఇండియన్ స్టేట్స్ అండ్ యూనియన్ టెరిటరీస్" విభాగంలో ఆమెకు ఐబిఆర్ అచీవర్ సర్టిఫికెట్, మెడల్ అందజేశారు. చిన్న వయసులోనే అసాధారణ జ్ఞాపకశక్తిని ప్రదర్శించిన శ్వేష్ట ఘనత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

**తల్లి,తండ్రి వేధస్విని- పవన్ ల సంతోషం**

"చిన్నప్పటి నుంచే శ్వేష్టకి మ్యాప్స్, రాష్ట్రాల పేర్లంటే చాలా ఇంట్రెస్ట్. ఆటగా మొదలై, రోజూ ప్రాక్టీస్ చేస్తూ ఇంత పెద్ద రికార్డు తీసుకొచ్చింది. మా కూతురు సాధించినది చూసి గర్వంగా ఉందని పేరెంట్స్ సంతోషంగా చెప్పారు. అమ్మమ్మ -తాత ముసిపట్ల లక్ష్మీనారాయణ -పద్మలత

"శ్వేష్ట సాధన మా కుటుంబానికే కాదు, తెలంగాణకు కూడా గర్వకారణం. టీచర్లు, బంధువులు అందరి ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది. భవిష్యత్తులో ఇంకా పెద్ద లక్ష్యాలు ఛేదించాలని కోరుకుంటున్నాం.

# ఇది సైలెంట్ కిల్లర్.. అలాంటి మరణాల్లో తెలంగాణ నెం.1.. కారణాలు ఏంటో తెలుసా..?

తెలంగాణలో కిడ్నీ వ్యాధులు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. ఐసీఎంఆర్‌కు చెందిన ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తాజా అధ్యయనం ప్రకారం, దేశంలోనే కిడ్నీ వ్యాధుల వల్ల అత్యధిక మరణాలు నమోదవుతున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ప్రతి లక్ష జనాభాకు దాదాపు 20 మంది కిడ్నీ వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు.

తెలంగాణ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరమైన విషయం వెలుగులోకి వచ్చింది. దేశంలోనే కిడ్నీ వ్యాధి మరణాల రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఒకవైపు వైద్య రంగంలో ఎంతో ప్రగతి సాధిస్తున్నామని అనుకుంటున్న తరుణంలో.. ప్రతిష్టాత్మక ఐసిఎమ్ఆర్ కి చెందిన ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రచురించిన తాజా అధ్యయనం ఈ షాకింగ్ నిజాలను బయటపెట్టింది. తెలంగాణలో ప్రతి లక్ష జనాభాకు దాదాపు 20 మంది కిడ్నీ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. కిడ్నీ మరణాల రేటులో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. అత్యంత తక్కువ కిడ్నీ మరణాలు నమోదైన రాజస్థాన్ తో పోలిస్తే తెలంగాణలో ఈ రేటు ఏకంగా మూడు రెట్లు ఎక్కువ ఉంది అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ 11.64, కేరళ 9.1, తమిళనాడు 9.83 లతో పోల్చినా తెలంగాణలోనే మరణాల తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. దేశంలోనే అత్యధికంగా కొత్త కిడ్నీ కేసులు నమోదవుతున్న రాష్ట్రం హర్యానా లక్షకు 316 మంది. తెలంగాణలో కొత్త కేసుల సంఖ్య లక్షకు 241 దేశ సగటుకు దగ్గరగానే ఉంది. కానీ, మరణాల రేటుకు వచ్చేసరికి మాత్రం తెలంగాణ అందరికంటే ముందుంది. అంటే.. ఇక్కడ వ్యాధిని ముందే గుర్తించలేకపోవడం, లేదా సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల రోగులు ప్రాణాలు కోల్పోతున్నారని నిపుణులు అంచనా వేస్తున్నారు.

తెలంగాణలో కిడ్నీలు పాడైపోవడానికి, మరణాలు పెరగడానికి ప్రధాన కారణాల పై వైద్యులు విశ్లేషణ ఇలా..




1. డయాబెటిస్.. తెలంగాణలో కిడ్నీ మరణాలకు టైప్-2 డయాబెటిస్ అతిపెద్ద కారణం. రాష్ట్రంలో జరిగే కిడ్నీ మరణాలలో 25 శాతం మధుమేహం వల్లే జరుగుతున్నాయి. దేశంలోనే ఇది అత్యధిక శాతం.
2. హైపర్ టెన్షన్..అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేయడం వల్ల కిడ్నీల ఫిల్ట్రేషన్ వ్యవస్థ దెబ్బతింటోంది.
3. యూత్ లో కొత్త ట్రెండ్స్.. 20 ఏళ్లకే బీపీ బారిన పడటం, జిమ్‌లకు వెళ్లే యువత మెడికల్ గైడెన్స్ లేకుండా ప్రోటీన్ సప్లిమెంట్లు, క్రియాటిన్‌లిలి విపరీతంగా వాడటం వల్ల కిడ్నీలు త్వరగా పాడవుతున్నాయని నిమ్స్ వైద్యులు హెచ్చరిస్తున్నారు.
4. నొప్పి నివారణ మాత్రలు.. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న నొప్పికైనా ఆర్ఎంపీల దగ్గరకు వెళ్లడం, విచ్చలవిడిగా పెయిన్ కిల్లర్స్ వాడటం కిడ్నీలను నిర్వీర్యం చేస్తోంది.
5. ఆలస్యంగా గుర్తించడం.. కిడ్నీ వ్యాధిని ముందే గుర్తించే యూరిన్ ప్రొటీన్ టెస్ట్, బ్లడ్ క్రియాటినిన్ పరీక్షలను చాలా మంది నిర్లక్ష్యం చేస్తున్నారు. నూటికి 50 నుండి 60 మంది రోగులు నేరుగా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లోనే ఆసుపత్రికి వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 100కు పైగా కేంద్రాల్లో ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తున్నప్పటికీ.. వ్యాధి రాకుండా ముందే అడ్డుకోవడం, ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకం. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన వారు, బీపీ, షుగర్ ఉన్నవారు క్రమంతప్పకుండా కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే ఈ సైలెంట్ కిల్లర్ ముమ్ముందు మరిన్ని ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉంది.

ప్రశ్న: దేశంలోనే కిడ్నీ వ్యాధి మరణాల రేటు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
జవాబు: తెలంగాణ రాష్ట్రం.
ప్రశ్న: దేశంలోనే అత్యంత తక్కువ కిడ్నీ మరణాలు నమోదైన రాష్ట్రం ఏది?
జవాబు : రాజస్థాన్ రాష్ట్రం.
ప్రశ్న: దేశంలోనే అత్యధికంగా కొత్త కిడ్నీ కేసులు (లక్షకు 316) నమోదవుతున్న రాష్ట్రం ఏది?
జవాబు: హర్యానా రాష్ట్రం.

# సామాజిక సేవలకు గుర్తింపుగా మహ్మద్ ముజాహిద్‌కు ఘన సన్మానం





హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీ టైమ్స్ & బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ ముస్లిం సర్పంచుల ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమంలో, సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేస్తున్న సంచార ముస్లిం తెగల సంఘం సలహాదారు, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు ప్రముఖ సామాజిక కార్యకర్త మహ్మద్ ముజాహిద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచందర్ రావు, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రిటైర్డ్ కలెక్టర్ రమేష్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి వహీద్ తదితర ప్రముఖులు మహ్మద్ ముజాహిద్‌కు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. మైనారిటీల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రోత్సాహం, ఆరోగ్య అవగాహన, సామాజిక న్యాయం సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో మహ్మద్ ముజాహిద్ అందిస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని వక్తలు కొనియాడారు. వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సమాజాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సన్మానం అందుకున్న మహ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి కార్యక్రమ నిర్వాహకులు మరియు ప్రముఖులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో చోరీ కేసును చేదించిన కోరుట్ల పోలీసులు

### - నిందితుడి అరెస్టు, ఆటో స్వాధీనం

ఆటో చోరీ కేసును కోరుట్ల పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఆటో చోరీ కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేసి, దొంగిలించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. జూన్ 16న మొహమ్మద్ అజర్ అనే ఫిర్యాదిదారు, తన ప్యాసింజర్ ఆటో రిక్షా నెం. ఖా-02-ఖదీ-7230 ను జూన్ 15న కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశంలో ఉంచి, కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్‌కు వెళ్లగా, తిరిగి వచ్చేసరికి ఆటో కనిపించలేదని, కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు ప్రత్యేక బృందాలతో వాహన తనిఖీలు నిర్వహించగా, జూన్ 17న వేములవాడ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతను ఖాలిద్ బిన్ మహమ్మద్ (41), వృత్తి డ్రైవర్, నివాసం నార్సింగి గ్రామం అని గుర్తించారు. నిందితుడు జూన్ 15న కోరుట్ల రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రదేశం నుండి ఖా-02-ఖదీ-7230 నెంబరు గల ప్యాసింజర్ ఆటోను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం ఆ ఆటోను అల్లమయ్యగుట్ట శివారులో దాచిపెట్టి నార్సింగి వెళ్లినట్లు తెలిపాడు. నిందితుడి దగ్గర నుండి దొంగిలించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా, రిమాండ్‌కు తరలించారు. జిల్లా ప్రజలు తమ వాహనాలను భద్రంగా పార్కింగ్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి సూచించారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించి, పోలీసులతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోద్ - ఎస్సై రవికిరణ్




కథలాపూర్ గ్రామంలో నిన్న అనగా రాత్రి సుమారు 9 గంటల సమయంలో డయల్-100 కు గొడవ జరుగుతున్నట్లు సమాచారం మేరకు బ్లూ కోల్ట్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ దినేష్ మరియు శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని గొడవ పడుతున్న వ్యక్తిని ఎందుకు గొడవ పడుతున్నారని అడగగా, అట్టి వ్యక్తి కథలాపూర్ గ్రామానికి చెందిన శంభోజి పవన్ కుమార్ అనునతడు మద్యం మత్తులో ఉండి కానిస్టేబుల్ దినేష్ మరియు శ్రీనివాస్ లతో వాగ్వాదం చేస్తూ, వారిని నెట్టివేసి, పోలీసు విధులకు ఆటంకం కలిగించగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నేడు (16-06-2026) రోజున శంభోజి పవన్ కుమార్ ను అరెస్టు చేసి, అతడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు అతనికి14 రోజుల రిమాండ్ విధించింది.

ఇట్టి సంఘటనపై కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ మాట్లాడుతూ కథలాపూర్ మండలంలోని ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, పోలీసు వారికి సహకరించాలని అదేవిధంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# కోరుట్లలో ప్రజా సమస్యలపై బాధ్యత మరిచిన అధికారులు - పట్టించుకోని పాలకులు





ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే యజమానులు, వారి సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత కానీ నేడు కోరుట్ల లో ప్రజా సమస్యలు పేరుకుపోతున్నా, అధికారులు బాధ్యతను విస్మరిస్తుండగా పాలకులు వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ప్రజలు నిత్యజీవితంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి ఉదాహరణ గా కోరుట్లలో ప్రధానంగా ప్రభుత్వ స్థలాలు పుష్కలంగా ఉన్నాయి వాటిని రక్షించవలసిన పాలకులు, అధికారులు వాటిని భక్షించే వ్యక్తులకు సహాయం చేస్తూ ప్రజల విశ్వసనీయత కోల్పోతున్నారు. ప్రధానంగా గడి బురుజుల స్థలాల పై అధికారుల, పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇక వాగు ప్రాంతంలో విచ్చాలవిడిగా ఇసుక మాఫియా ప్రభుత్వ ఆస్తులను ఛిద్రం చేస్తున్న అటు రెవెన్యూ, ఇటు పోలీస్, మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కోరుట్ల లో వున్న అనేక భూముల్లో రియాల్టర్లు అక్రమంగా నిర్మాణాలు చేస్తు కబ్జాలకు పాల్పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇక తాగునీటి సమస్యలు, పాడైపోయిన రహదారులు, మురుగునీటి కాలువల దుస్థితి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది కొరత, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల లోపం వంటి సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు కేవలం ఫైళ్లకే పరిమితమవుతుండగా, పాలకులు మాత్రం అంగు ఆర్భాటాలతో తమ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన అధికార యంత్రాంగం చాలా సందర్భాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పట్టణ ప్రజలు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, ఫిర్యాదులు చేసినా పరిష్కారం కనిపించడం లేదు. సమస్యలను పరిశీలించాల్సిన అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండా కార్యాలయాల్లోనే కాలం గడుపుతున్నారు. దీంతో ప్రజలలో ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం తగ్గిపోతోంది.

కోరుట్లలో జరుగుతన్న అనేక సమస్యల పై అధికారులకు ఎన్నిసార్లు పిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదుఇక పాలకుల విషయానికి వస్తే, ప్రజా సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వెళ్లి హామీలు ఇచ్చే నాయకులు, గెలిచిన తర్వాత అదే ప్రజల సమస్యలను మరచిపోతున్నారు. అభివృద్ధి పేరుతో భారీ ప్రకటనలు చేస్తున్నా, సాధారణ ప్రజల దైనందిన సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుక వినిపించకపోతే వ్యవస్థ బలహీనపడుతుంది. అధికారులు తమ బాధ్యతను గుర్తించి ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలి. పాలకులు ప్రజా సంక్షేమాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలి. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకులు, ప్రజల పన్నులతో జీతాలు పొందుతున్న అధికారులు తమ బాధ్యతను మరువకూడదు. ప్రజా సమస్యల పరిష్కారమే నిజమైన పాలనకు కొలమానం. లేకపోతే ప్రజల ఆవేదన ఉద్యమాల రూపంలో వ్యక్తమయ్యే రోజు దూరంలో ఉండదు. "ప్రజా సమస్యలను విస్మరించిన పాలన చరిత్రలో నిలవదు, ప్రజల పక్షాన నిలిచిన పాలన మాత్రమే చిరస్థాయిగా గుర్తుండిపోతుంది."

# ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు..!

### - కేంద్ర విద్యాలయ స్థలం కేటాయింపును అడ్డుకుంటున్నది ఎవరు..?

### - జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ భోగ శ్రావణి



బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అధికారిక కార్యక్రమంలో కనీస మర్యాదలను పాటించకుండా ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమని అన్నారు. సభా మర్యాదల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో పెయిడ్ బ్యాచ్‌లతో పార్టీ నినాదాలు చేయించడం, కావాలనే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం కాంగ్రెస్ నాయకులకే అలవాటైందని విమర్శించారు. గత పాలకులు హుందాతనంతో వ్యవహరించారని, వారిని చూసైనా ప్రస్తుత ప్రజాప్రతినిధులు నేర్చుకోవాలని సూచించారు. తాను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కార్యక్రమాన్ని ముగించిన విషయాన్ని గుర్తు చేశారు. కోరుట్ల పట్టణం అభివృద్ధి, జగిత్యాల పట్టణం అభివృద్ధి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉన్న సమయంలో సెంట్రల్ డివైడర్లను రాళ్లతో కాకుండా కాంక్రీట్‌తో నిర్మించాలని అధికారులకు లేఖ రాసింది మీరే కాదా అని ప్రశ్నించారు. గతంలో ఎంపీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి కేంద్ర మంత్రులను కూడా కలిపించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల కారణంగానే కేంద్ర విద్యాలయానికి వాలంటరీ స్థలాన్ని కేటాయించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వాలంటరీ స్థలంలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అమృత్ 2.0 పథకం కింద రాయికల్‌కు రూ.15 కోట్లు, జగిత్యాలకు రూ.38.60 కోట్లు మంజూరైనా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచినా పనులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమన్నారు. యావర్ రోడ్ విస్తరణ విషయంలో ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు గెజిట్ ఇప్పటికే విడుదలైందని, కొలతలు పూర్తయ్యి సంబంధిత ఏజెన్సీకి చెల్లింపులు కూడా జరిగాయని తెలిపారు. అయినప్పటికీ కొత్తగా కొలతల పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటానని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుని ప్రజల మధ్య తిరగాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే రాజకీయ బాగోతాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, సిరిపురపు శ్రీనివాస్, గట్టుపల్లి జ్ఞానేశ్వర్, దూరిశెట్టి మమత, ఓడ్నాల రమేష్, గుండేటి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి 2025-26 సీజన్‌ను జిల్లాలో విజయవంతంగా పూర్తి

కమిషనర్ కార్యాలయం నుండి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తో కలిసి DRDO. DCO.DM. DCSO తో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరిధాన్యాల కొనుగోళ్లు, సీఎంఆర్ సేకరణపై విస్తృతంగా చర్చించి, పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యాసంగి 2025-26 సీజన్‌ను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసినందుకు సంబంధిత అధికారులను, సిబ్బందిని విజిలెన్స్ అధికారులు అభినందించారు. ఈ సీజన్‌లో వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న రైస్ మిల్లర్లు, తమ మిల్లుల్లో ధాన్యం బ్యాగులను లెక్కించడానికి వీలుగా, అనువుగా అమర్చాలని ఆదేశించారు. మిల్లులకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పూర్తి స్థాయిలో అప్‌డేట్ చేసి ఉంచేలా చూడాలని, ఇందుకోసం సంబంధిత పౌర సరఫరాల నాయబ్ తహసీల్దార్లు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు) నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. యాసంగి 2022-23 సీజన్‌కు సంబంధించిన 'యాక్షన్ ప్యాడి' కింద ఇంకా ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాల్సిన రైస్ మిల్లర్లు, తమ బకాయిలను త్వరితగతిన, వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత 2025-26 సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియను ఎటువంటి ఆలస్యం లేకుండా, అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను మరియు మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, అదనపు కలెక్టర్, జగిత్యాల , ప్రొక్యూర్ మెంట్ కమిటీ మెంబెర్స్, సివిల్ సప్లై నాయబ్ తహశీల్దార్లు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అరుణోదయ విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్





అరుణోదయ డిగ్రీ విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. గురువారం కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు బజాజ్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో శిక్షణ లో ఎంపికైన విద్యార్థులకు ఆయన అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగానికి సంబంధించిన అంశాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ అనంతరం బజాజ్ ఫైనాన్స్‌లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అపాయింట్‌మెంట్ లెటర్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థుల కోసం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలు

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఓ కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలకు (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సీ మరియు బౌద్ధ) చెందిన అర్హులైన అభ్యర్థుల కోసం రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధం చేసే 4 నెలల ఉచిత బేసిక్ ఫౌండేషన్ కోచింగ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, జగిత్యాల శ్రీ.కె.వై. ప్రసాద్ గారు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

TGPSC -I, -II, -III, -IV, SSC-CGL, UPSC సివిల్ సర్వీసెస్, RRB అసిస్టెంట్ లోకో పైలట్, RRB టెక్నీషియన్, తెలంగాణ పోలీస్ నియామకాలు, IBPS మరియు ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ అందించబడుతుంది.

ప్రత్యేకంగా SSC-CGL 2026 పరీక్ష ద్వారా, సుమారు 12,256 ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయబడనున్నా యి. వీటిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఇన్కమ్ ట్యాక్స్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, సబ్ ఇన్స్పెక్టర్ (CBI, NIA, NCB), ఆడిటర్, అకౌంటెంట్, ట్యాక్స్ అసిస్టెంట్, పోస్టల్ అసిస్టెంట్ మరియు జూనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ తదితర పోస్టులు ఉన్నాయి.

**అర్హత** : తెలంగాణ రాష్ట్రానికి చెందిన మైనారిటీ అభ్యర్థులు, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు** : దరఖాస్తుల ప్రారంభ తేదీ : 20-06-2026, దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: 25-06-2026, తరగతుల ప్రారంభ తేదీ : 25-06-2026, శిక్షణ పొందే అభ్యర్థుల సంఖ్య : మొత్తం 100 మంది అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తారు

**అవసరమైన ధృవపత్రాలు** : SSC, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హతల జిరాక్స్ ప్రతులు,ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు దరఖాస్తు సమర్పణ చేయవలసిన కార్యాలయం : తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, హీరావీ క్యాంపస్, శ్రీ బాలాజీ ఎన్ క్లేవ్, గోషా మహల్, నాంపల్లి, హైదరాబాద్ - 500001.

మరిన్ని వివరాలకు పని దినాలలో 10.30 నుండి 5.00 వరకు 040-23236112, మొబైల్ నెం. 9059050062 లేదా directormsccctelangana@gmail.com ను సంప్రదించవచ్చు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేసుకోవాలని కోరడమైనది.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 18-04-2021న జరిగిన రోడ్డు ప్రమాద కేసులో నిందితుడికి కోర్టు శిక్ష విధించింది.

వివరాలలోకి వెళితే, సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన తోడేటి వెంకటేష్ తన భార్య తో కలిసి ఎూ స్టార్ సిటీ మోటార్ సైకిల్ (నంబర్:-ఏపీ-15-ఏఎం-7920) పై కోరుట్ల కి వెళ్తుండగా, మేడిపల్లి గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు (నంబర్: టీఎస్-02--0285) డ్రైవర్ తిరుమల్ రాజు లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనం నడిపి మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకటేష్‌కు, అతని భార్యకి గాయాలు కాగా, బాధితులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడిపై కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయగా కేసు ను విచారించిన కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి ఓ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి కె. పావని గారు నేడు (18-06-2026) తీర్పు వెలువరించి, నిందితుడు తిరుమల్ రాజుం, 41ఏతీం ను దోషిగా నిర్ధారించి 6 నెలల జైలు శిక్ష తో పాటు రూ.1,000/- జరిమానా విధించడం జరిగింది.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలి







- జిల్లా కలెక్టర్

- బీ.ఎల్.ఓ.లు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ బీ.ఎల్.ఓ.లకు శిక్షణ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఓటరు జాబితాల నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనాని విజయవంతం చేయండి : బోరెల్లి సురేష్



జూన్ 21న ఇందిరా పార్క్ హైదరాబాదులో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బిఎస్ఎఫ్ ఓయు అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం అధ్యర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళన గోడపత్రిక విదుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన గుర్తింపు రాలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు భాగంగా 250 గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఆదేవిధంగా పెన్షన్ వెంటనే ప్రజా ప్రభుత్వం అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. 250 గజాల స్థలం మరియు ఇతర డిమాండ్లను పూర్తి చేయాలని జూన్ 21న ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఇందిరా పార్కులో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి తమకు దక్కవలసిన ప్రభుత్వ పలాల గురించి గళం విప్పాలని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో డాక్టర్ పిడమర్తి రవి గారి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచిత స్థానం లేకపోవడం బాధాకరం అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను ప్రజా ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం సైఫాబాద్ సైన్స్ కాలేజ్ అధ్యక్షులు గణేష్, దూళీ ఓయూ ఉపాధ్యక్షులు ఆరకంటి శ్రీకాంత్, శ్రీనివాస్, సందీప్, రాజేందర్, ఓంకార్, ప్రసిద్ధ కృష్ణ, రాజు ముదిరాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం..

- కేసీఆర్ అవమానించినప్పుడు దళితుడిగా కొప్పులకు అండగా నిలిచిన.

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



హరీష్ రావు దొర గారి మెప్పు పొందడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొరలు అవమానించినప్పుడు కొప్పుల ఈశ్వర్ కు సాటి దళితుడిగా అండగా నిలిచానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పేటెంట్ హక్కు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జీవన్ రెడ్డికి వచ్చిన వద్ద కమీషన్ ఎంతో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఏదైతే క్రితం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకున్నానని మంత్రి అడ్లూరి అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పని చేశారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల కార్యదర్శిగా పని చేశారని ఏదైతే కాలంగా ఎందుకు ఆయా శాఖలపై మాట్లాడలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సంక్షేమ శాఖలో రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని హరీష్ రావు ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని మంత్రి అడ్లూరి అన్నారు. సంక్షేమ శాఖకు సంబంధించి విద్యార్థులకు కావాల్సిన వస్తువుల కొనుగోలుకు రూ. 683 కోట్లతో టెండర్లు పిలిచామని, రూ. 500 కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ల ఖరారు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. మొత్తం రూ. 1183 కోట్లకు టెండర్లు పిలిస్తే మాజీ మంత్రి హరీష్ రావు రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పానని మంత్రి అడ్లూరి అన్నారు. తాను జవాబు చెప్పితే దొరగారి మెప్పు కోసం కొప్పుల ఈశ్వర్ ఖబర్దార్ అని మాట్లాడుతున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ కు అవమానం జరిగితే తాను సాటి దళితుడిగా ఆరోజు ప్రతిపక్షంలో ఉండి అండగా నిలిచానని మంత్రి అడ్లూరి అన్నారు. 2018 ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ఎలా గెలిచాడో తెలంగాణ ప్రజలందరికి తెలుసని అన్నారు. కొప్పుల మంత్రిగా ఉన్న సమయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూం తాళం పోతే ఎక్కడ పోయిందని అడిగితే మంత్రి ఉన్న కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పలేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొప్పులపై తాను 2009లో పోటీ చేస్తే కేవలం1165ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2014లో 16వేల మెజార్టీతో ఓడిపోయానని, తెలంగాణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పోటీ చేసిన సమయంలో రాష్ట్రంలో ఎవ్వరికి డిపాజిట్ రాలేదని తనకు మాత్రమే డిపాజిట్ వచ్చిందని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురికి డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో ఏమీ తీసుకురాకపోవడంతోనే 2023 ఎన్నికల్లో ఈశ్వర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి అడ్లూరి అన్నారు. 2024 పార్లమెంట్ఎన్నికల్లో సైతం ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు కొప్పులకు ఓట్లే వేయలేదని మంత్రి అడ్లూరి తెలిపారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పేటెంట్ హక్కు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగాఉన్న కొప్పుల, గురుకుల కార్యదర్శిగా ఉన్న ప్రవీణ్ కుమార్ కలిసి దోచుకున్నారు కనుక ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**జీవన్ రెడ్డి వాటాఎంతో చెప్పాలి..**

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వద్ద కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారని, జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సీజన్లలో వడ్లు కొనుగోలు చేసిందని, మరి అప్పుడు జీవన్ రెడ్డి గారికి ఎంత కమీషన్ వచ్చిందో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి

# చర్యలు తక్షణమే చేపట్టాలి



### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్




జగిత్యాల సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రం లో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకార శాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాని కి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు. మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యం లో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశ గా కార్యాచరణ ను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వాణాధికారి సత్యనారాయణ రావు, నాబార్డ్ డి డి ఏం, రెడ్కో అధికారి లక్ష్మి కాంత రావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్, లక్ష్మి నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





ధర్మపురి మండలం తుమ్మెనాల గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. వన మహోత్సవం ద్వారా పచ్చదనం పెంపొందించి, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. అనంతరం నాటిన మొక్కలను పరిశీలించి, వాటి సంరక్షకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రవి ప్రసాద్, డీఆర్డీఓ రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

### ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ 3కే రన్




మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న "యాంటీ డ్రగ్స్ 3కే రన్" పోస్టర్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు."హాఅజవ క్ాతీశీఅస్త్ర -- క్ఖుఎ ఖీతీవవ -- ఞఖుఎ చీశీ ఒశీ ఇతీబస్త్రం" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి, చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఘనంగా ప్రారంభమైన "నషా ముక్త్ భారత్ సప్తాహ్"

### - పోస్టర్ ఆవిష్కరించిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



మాదకద్రవ్యాల నిర్మూలన, మత్తు పదార్థాల నివారణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వ్యాప్త ంగా "నషా ముక్త్ భారత్ సప్తాహ్" (మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాలు) కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది "నషా ముక్త్ భారత్ అభియాన్ వికసిత్ భారత్ కి పహచాన్" అనే ముఖ్య థీమ్ తో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**ధర్మపురిలో పోస్టర్ ఆవిష్కరణ :** ఈ వారోత్సవాల ముందస్తు సన్నాహకాల్లో భాగంగా, తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు 17.06.2026 న జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక సమాచార పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు రక్కసిని పారద్రోలడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.

**జూన్ 17 నుండి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

జిల్లా వ్యాప్తంగా ఈ "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాలు 17 జూన్ నుండి 26 జూన్ 2026 వరకు నిరంతరాయంగా కొనసాగుతాయి. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (International Day Against Drug Abuse and Illicit Trafficking) 5 5 ముగుస్తాయి.

**ఈ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో క్రింది కార్యక్రమాలు నిర్వహించనున్నారు:**

**విద్యార్థులతో ఈ-ప్రతిజ్ఞ (e-Pledge):** విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులచే ఆన్లైన్/ఆన్లైన్ ద్వారా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం.

**అవగాహన ర్యాలీలు:** యువజన, క్రీడల శాఖ (DYSO) ఆధ్వర్యం లో సైకిల్ ర్యాలీలు, బైక్ ర్యాలీలు మరియు మానవ హారాలు నిర్వహించడం.

**గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన:** వైద్య ఆరోగ్య శాఖ (ఐవీఎూ) ఆధ్వర్యంలో ఆశా మరియు అంగన్వాడీ కార్యకర్తల ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం.

**జూన్ 21 యోగా దినోత్సవం:** ఆయుష్ (AYUSH) శాఖ ఆధ్వర్యంలో "ఆరోగ్యం కోసం యోగా డ్రగ్స్కు నో" అనే నినాదంతో ప్రత్యేక యోగా మరియు ధ్యాన కార్యక్రమాలు నిర్వహించడం.

**జూన్ 24వ జగిత్యాలలో భారీ బహిరంగ కార్యక్రమం**

జూన్ 24, 2026 న జగిత్యాల జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఒక భారీ మాస్ ఈవెంట్ను నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక వేడుకకు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షత వహిస్తారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన సుమారు 1000 నుండి 1500 మంది విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే డీ-అడిక్షన్ కేంద్రాల ప్రతినిధులు, పోలీసు (యాంటీ నార్కోటిక్స్), ఎక్సైజ్, వైద్య, విద్యా శాఖల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయనున్నారు. మత్తు పదార్థాల బారిన పడిన వారు సహాయం కోసం జాతీయ డీ-అడిక్షన్ హెల్ప్ లైన్ నంబర్ 14446 ను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

# అమెరికాతో ఒప్పందం తర్వాత ఖమేనీ తొలి ప్రకటన
# నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తేసిన అగ్రరాజ్యం

అమెరికాతో ప్రత్యక్ష చర్చలకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తబా ఖమెనీ ఆమోదం తెలిపారు. భవిష్యత్తులో ముఖాముఖి చర్చలు జరపడం శత్రు దేశ అభిప్రాయాలను అంగీకరించడం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రభుత్వ మీడియా ద్వారా ప్రకటనను విడుదల చేశారు. ఇటీవల అమెరికా- ఇరాన్ మధ్య శత్రుత్వానికి ముగింపు పలికే ఒప్పందం కుదిరిన తర్వాత ఖమెనీ నుంచి వచ్చిన తొలి స్పందన ఇదే కావడం విశేషం. యుద్ధం ప్రారంభ సమయంలో జరిగిన దాడిలో గాయపడిన తర్వాత ఆయన ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు.నిరాశాజనక స్థితిలో కూరుకుపోయిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ఒప్పందం కోసం తమపై అన్ని రకాలుగా ఒత్తిడి తెచ్చారని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తెలిపారు. ఈ ఒప్పందం కోసం తమ నేతలు మాత్రం నిబద్ధతో కృషి చేశారని వెల్లడించారు. ఐతే ఒప్పందంపై తనకు కొన్ని సందేహాలున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు మొజ్తాబా ఖమేనీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసిన అంశాన్ని మొజ్తాబా ధ్రువీకరించారు. ఈ ఒప్పందం కుదరడానికి అమెరికా నిరాశాజనక స్థితే కారణమని, తమకేమీ ఉత్సాహం లేదని మొజ్తాబా స్పష్టం చేశారు.అవగాహన ఒప్పందంపై తనకు భిన్నమైన అభిప్రాయం ఉన్నా సంతకం చేయడానికి అనుమతి ఇచ్చానని చెప్పారు. ఇరాన్ హక్కులను కాపాడుకోవడానికి అధ్యక్షుడు పెజెస్కియాన్ చేస్తున్న ప్రయత్నానికి మద్దతు తెలిపినట్లు ఖమేనీ వెల్లడించారు. అయితే, ఒప్పందాన్ని దాటి అమెరికా డిమాండ్లు చేస్తే ఇరాన్ అంగీకరించబోదని తేల్చిచెప్పారు. తుది ఒప్పందంపై అమెరికాతో నేరుగా చర్చలు జరిపేందుకు తమ నాయకులకు అనుమతి ఇచ్చినట్లు మొజ్తాబా ఖమేనీ వెల్లడించారు.ఇదిలా ఉండగా, ఇరాన్ నౌకాయానంపై విధించిన దిగ్బంధనాన్ని అధికారికంగా ఎత్తివేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. అయితే ఒప్పందంలోని అన్ని నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు అమెరికా నౌకాదళ నౌకలు ఆ ప్రాంతంలోనే కొనసాగుతాయని సెంట్‌కామ్ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇరాన్ తీర ప్రాంత జలాల్లో రెండు విమాన వాహక నౌకలు సహా డజన్‌కు పైగా అమెరికా యుద్ధ నౌకలు మోహరించి ఉన్నట్లు సమాచారం. ఈ ప్రకటనకు కొద్ది గంటల ముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మీడియాతో మాట్లాడుతూ, బుధవారం హోర్ముజ్ జలసంధి గుండా 1.25 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని తెలిపారు. అలాగే అమెరికా నౌకాదళం విధించిన దిగ్బంధనంలో ఉన్న డజన్‌కు పైగా నౌకలకు ప్రయాణానికి అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు.



# ‘బ్రహ్మోస్ క్షిపణిని తమ సైన్యంలో
# చేర్చుకునేందుకు రష్యా ఆసక్తి‘



బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకోవడానికి రష్యా ఆసక్తిగా ఉందని బ్రహ్మోస్ ఏరోస్పేస్ చీఫ్ జయతీర్థ్ జోషి వ్యాఖ్యానించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచేందుకు చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం నాగ్‌పుర్‌లో సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ తయారు చేసిన 100వ స్వదేశీ బూస్టర్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ క్రమంలో బ్రహ్మోస్ క్షిపణి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.

బ్రహ్మోస్ ప్రోగ్రామ్‌తో ఇప్పటికే స్థిరమైన పారిశ్రామిక భాగస్వాములు ఉన్నప్పటికీ, మాస్కో ఈ క్షిపణిపై ఆసక్తి వ్యక్తం చేసిందని జయతీర్థ్ జోషి వెల్లడించారు. రష్యా తన సాయుధ దళాల్లోకి బ్రహ్మోస్‌ను చేర్చుకుంటుందా? అనే ప్రశ్న అడగ్గా, అదే విషయంపై చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. “రష్యా ప్రభుత్వం బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణిని తమ సైన్యంలో చేర్చుకోవడానికి ఆసక్తిగా ఉందని తెలిసింది. కానీ రష్యాకు ఇప్పటికే స్థిరపడిన పారిశ్రామిక భాగస్వాములు ఉన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా బ్రహ్మోస్ క్షిపణిని తమ సైన్యంలో భాగంగా చేసుకోవాలనుకుంటోంది. ఈ విషయంపై మేము రష్యాతో చర్చలు జరుపుతున్నాం“ అని జయతీర్థ్ జోషి స్పష్టం చేశారు.

‘25ఏళ్ల కృషి వల్ల బ్రహ్మోస్ క్షిపణికి ఇంతటి పేరు వచ్చింది‘

భవిష్యత్తులో రష్యాకు అవసరమైన క్షిపణులను భారత్ సరఫరా చేస్తుందా? అని ప్రశ్న అడగ్గా, దానికి జయతీర్థ్ జోషి ఆసక్తికర సమాధానమిచ్చారు. రష్యాలో ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో భారత పరిశ్రమ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు. 25 సంవత్సరాల అభివృద్ధి, పరీక్షలు, కార్యాచరణ ద్వారా అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ బ్రహ్మోస్ క్షిపణి ఖ్యాతి గడించిందని తెలిపారు. ఇది కొనుగోలుదారుల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి సహాయపడిందని అన్నారు. బ్రహ్మోస్ క్షిపణి ఆపరేషన్ సిందూర్‌లో చూపించిన కార్యాచరణను జోషి ప్రస్తావించారు.

వియత్నాంకి బ్రహ్మోస్ క్షిపణులు ఎగుమతికి సంబంధించిన చర్చలు తుది దశకు చేరుకున్న తరుణంలో జయతీర్థ్ జోషి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం ఖరారు కావడానికి ఇంకా కొన్ని అనుమతులు మాత్రమే రావాల్సి ఉందన్నారు. అదే సమయంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలకు చెందిన అనేక ఇతర దేశాలతో కూడా చర్చలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. “బ్రహ్మోస్ క్షిపణితో సాధారణంగా భూమిపై లేదా నౌక, ఇతర వేదికల నుంచి ఒక అనుకరణ (సిమ్యులేటెడ్) పరీక్షను నిర్వహిస్తుంటాం. కానీ ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణితో ఒక ప్రత్యక్ష పరీక్ష నిర్వహించాం. ఇది దేశానికి, ప్రపంచానికి తెలిసిన ఒక విజయగాథ. ఈ విజయం దేశ ప్రజలకు చాలా కీలకం. సాధారణంగా తయారైన క్షిపణిని వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించడం జరగదు. కానీ శత్రువుపైనే క్షిపణిని పరీక్షించే అవకాశం లభించడం ఇదే మొదటిసారి“ అని జయతీర్థ్ జోషి పేర్కొన్నారు.

ఆత్మనిర్భరతకు నిలువెత్తు సాక్ష్యం

సరిహద్దుల సంరక్షణకు, శత్రు దాడులను నిరోధించడానికి స్వీయ సాంకేతికతతో భారత్ అభివృద్ధి చేసుకున్న అత్యంత శక్తిమంతమైన ఆయుధం, ఆత్మనిర్భరతకు నిలువెత్తు సాక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణి నిలుస్తోంది. అధిక వేగం, దూరం, కచ్చితత్వం దీని ప్రత్యేకతలుగా చెప్పొచ్చు. భూతల, గగనతల, సముద్రతలాల నుంచే కాకుండా సముద్ర గర్భం నుంచి కూడా దూసుకొచ్చి శత్రు దేశాల లక్ష్యాలను ధ్వంసం చేయడం బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకత. ఈ క్షిపణిని భారత రక్షణ రంగ సంస్థ డీఆర్‌డీఓ, రష్యా ఎన్‌పీఓ మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.

కాగా, ఇండియా ‘ఆత్మనిర్భర్ భారత్‘ చొరవ కింద స్వదేశీ రక్షణ రంగ తయారీని బలోపేతం చేస్తూనే, ప్రపంచ ఆయుధ మార్కెట్‌లో తన ఉనికిని విస్తరించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బ్రహ్మోస్ క్షిపణి భారతదేశ అత్యంత ముఖ్యమైన రక్షణ ఎగుమతుల్లో ఒకటిగా నిలుస్తోంది. అందుకే ఇటీవల కాలంలో ఈ క్షిపణి ఎగుమతులు పెరిగాయి. అలాగే దీనికి డిమాండ్ కూడా పెరిగింది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.